# వైభవంగా కేడిగ వాహన సేవ

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని 11వ రోజైన బుధవారం ఉదయం శివ, పార్వతులకు కేడిగ వాహన సేవ వైభవంగా నిర్వహించారు. మొదట అలంకార మండపంలో స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం కేడిగ వాహనంపై స్వామి, అమ్మవార్లను అధిష్టించి పురవీధుల్లో ఊరేగించారు. కేడిగ వాహనంపై పురవీధుల్లో ఊరేగుతున్న జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు. కర్పూర హారతులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.


# విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

గురువారం 14, మార్చి 2024 8పేజీలు


## రానున్న ఎన్నికలకు సన్నద్ధంగా ఏర్పాట్లు

### - జిల్లా ఎన్నికల అధికారి డా లక్ష్మీ శ

**విశాలాంధ్ర - తిరుపతి సిటీ:** రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి వివిధ రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పక అనుసరించాలని, ఎన్నికల సన్నద్ధతపై అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.జి.లక్ష్మీ శ పేర్కొన్నారు.బుధవారం ఉదయం స్థానిక జిల్లా కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో కలెక్టర్ ఆధ్వర్యంలో క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్, ఎన్నికల సన్నద్ధత పై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని, అయినప్పటికీ మరొకసారి ఈఆర్ఓలు సరి చూసుకోవాలని తెలిపారు. ఈకాం శాంతన్‌దల్ వారికి ఫ్లూట్ గుర్తు భారత ఎన్నికల కమిషన్ నుండి రాష్ట్రంలో ఎన్నికలకు కామన్ సింబల్ కేటాయించారు. ఓటరు జాబితా నుండి తొలగింపులు నియోజక వర్గాల వారీగా 120-గూడూరు 538, 121-సూళ్లూరుపేట 605, 122-వెంకటగిరి 744, 166-చంద్రగిరి 1680, 167-తిరుపతి 856, 168-శ్రీకాళహస్తి 571, 169-సత్యవేడు 76 అనుమతి సూచనలు అందాయని తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు 2024 లో వినియోగించే వాటికి జిల్లా ఎన్నికల అధికారి ద్వారా నిర్ధారించిన ధరల పట్టిక రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందించాలని వివరించారు. వివిధ రాజకీయ పార్టీలు, ఎన్నికల అభ్యర్థి ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పక అనుసరిం చాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు నిష్పాక్షిక ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఈవిఎం లను శిక్షణకు వాడే వాటిని డెమో పర్పస్ అని స్టిక్కరింగ్ వేయాలని, వాటి రవాణా అత్యంత జాగ్రతగా పక్కా పోలీస్ బందోబస్తు నడుమ చేయాలని అన్నారు. ఈఆర్ఓలు స్ట్రాంగ్ రూంలకు సంబంధించి పూర్తి స్థాయిలో ఏర్పాట్లు ఉండేలా చూడాలని ఆదేశించారు. కలెక్టర్ సూచనల మేరకు డిఆర్ఓ పెంచల కిషోర్ వివరిస్తూ 2023 ఏప్రిల్ 15 నుండి 11 మార్చి2024 నాటికి 6,7- 8 ఫార్మ్ 11516 పెండింగ్ ఉన్నాయని తెలిపారు. అందులో ఫారం 6 కు సంబంధించి 3353, ఫారం 6 ఏ-7, ఫారం 7-5272, ఫారం 8 - 2884 పెండింగ్ లో ఉన్న వాటిని త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందన్నారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి తదితర అంశాలపై ట్రైనింగ్ నోడల్ అధికారి రాంమోహన్ అవగాహన కల్పించారు.ఈ సమావేశంలో ఈఆర్ఓలు అదితి సింగ్, చంద్రముని, నిషాంత రెడ్డి, కిరణ్ కుమార్, రవి శంకర్ రెడ్డి, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన రహదారి భద్రతా బిల్లును రద్దు చేయాలి :ఏఐటియుసి

### తిరుపతి ఆర్టీవో కార్యాలయం వద్ద ఆటో మరియు టాక్సీ కార్మికుల ధర్నా

### బ్రేక్ ఇన్స్పెక్టర్‌కు వినతి పత్రం సమర్పించిన నాయకులు

**విశాలాంధ్ర- తిరుపతి :** ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గల ఆటో వర్కర్స్ యూనియన్ ట్యాక్సీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో తిరుపతి ఆర్టీవో కార్యాలయం వద్ద కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన రహదారి భద్రతా బిల్లును వెంటనే రద్దు చేయాలని ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాధాకృష్ణలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మరీ ముఖ్యంగా నరేంద్ర మోడీ రెండవ దఫా అధికారం చేపట్టినప్పటి నుండి కేంద్రంలో కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నారని అందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన రహదారి భద్రత బిల్లు అమలు వల్ల రవాణా రంగంపై ఆధారపడ్డ లక్షలాది మంది కార్మిక కుటుంబాలు ఉపాధి కోల్పోవడమే కాక జైలు శిక్షలు అపరాధ రుసుములు సంపాదన కన్నా ఎక్కువగా చెల్లించాల్సి వస్తుందని స్వయం ఉపాధి రంగంగా ఉన్న రవాణా రంగంలో చదువుకొని ఉద్యోగాలు రాని యువతీ యువ కులు ఉపాధి కోసం ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్నార న్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన రహదారి భద్రత బిల్లు అమలు జరిగితే ఈ రంగంలోకి రావడానికి ఎవరు ఇష్టపడరు అని రాష్ట్రంలో దేశంలో ఇంకా నిరోధక నిరుద్యోగ సమస్య పెరిగి మధ్యతరగతి కుటుంబాలకు తీవ్ర నష్టం కలుగుతుందని అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 21 గాని 31 జీవో వళ్ళ అపరాధ రుసుములు 200% పెంచడం జరిగిందని ఇది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి తగదని వారు అన్నారు. ఇప్పటికే డీజిల్.పెట్రోల్ ధరలు విపరీతంగా పెరగటం వలన వాహనాల మరమ్మత్తులు ఖర్చులు తడిసి మోపెడు అవుతుంటే అపరాధ రుసుములు పెరిగి మరింత ఇబ్బం దులు గురవుతున్నారు. అందువల్ల కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలకు రవాణా రంగ కార్మికుల సమస్యలు తెలియజే యడం కోసం ఈ యొక్క ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 21ని 31ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన రహదారి భద్రత బిల్లును రద్దు చేయాలి అని పెట్రోల్ డీజల్ ను జీఎస్టీ పరిధిలో కలపాలని మీ ద్వారా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు తెలియజేస్తున్నామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ శివ,పురుషోత్తం రెడ్డి, ఎన్. శివ, సురేష్, ఎం వెంకటేష్,ఎం శ్రీనివాసులు, అల్లా బచ్చు, కిషోర్ మహేంద్ర కృష్ణ, సతీష్, ఆనంద, శ్రీధర్, పార్వతి, కుమార్, ప్రమీల, కుమారి, వేణు, యువరాజ్ ,రూప, టాక్సీ యూనియన్ నాయకులు సురేష్, ఎల్ కె నాయుడు, రైల్వే బాల, ఆర్ వి రమేష్ పాల్గొన్నారు

## ప్రతి గ్రామానికి నిత్యం త్రీఫేస్ విద్యుత్ సరఫరా

### - రూ.210 కోట్లతో విద్యుత్ లైన్లు ఆధునీకరణ

### -విద్యుత్ శాఖ సీఎండీ సంతోష్‌రావు

**విశాలాంధ్ర - కార్వేటినగరం:** ప్రతి గ్రామానికి నిత్యం త్రీఫేస్ విద్యుత్ సరఫ అందుబాటులోకి తీసుకొస్తామని విద్యుత్ శాఖ సీఎండీ సంతోష్ రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో రూ. 75 లక్షలతో నూతనంగా నిర్మాణం చేపట్టిన విద్యుత్ ఏడీఈ భవనాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామితో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ మినిపరిశ్రమలు నెల కొల్పడానికి అనుగుణంగా గ్రామాల్లోని ప్రతి ఇంటికి అవసరమైన త్రీపేస్ విద్యుత్ను అందించడానికి పనులు జరుగుతున్నాయని త్వరలో త్రీఫేస్ కరెంటు అందుబాటులో ఉంటాని అన్నారు. అనంతరం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి మాట్లాడుతూ జీడీనెల్లూరు నియోజకవర్గానికి రూ.210 కోట్లు వెచ్చించి గ్రామాల్లో ప్రతి ఇంటికీ త్రీపేస్ విద్యుత్ అందించడానికి ముందుకొచ్చిన విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి


2


## ఇంకా ఆరుబయటే బహిర్భూమేనా...

### పట్టించుకోని సిబ్బంది- ఏకలవ్య లో అన్ని కష్టాలే...

**విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ :** గిరిజనులకు కల్పించబడిన రాజ్యాంగ హక్కులను అమలుపరచడానికి కృషి చేయడంతో పాటు షెడ్యూల్ తెగల సామాజిక సాధికార సమానత్వం, సంక్షేమ సాధించుటకు ధ్యేయంగా ట్రైబల్ డెవలప్మెంట్ వారు ఏర్పాటు చేసిన ఏకలవ్య గురుకుల పాఠశాలలో విద్యార్థులకు బుధవారం బహిర్భూమి అగచాట్లు పడిన సంఘటన చోటుచేసుకుంది.పేద, మధ్య తరగతి పిల్లలకు ఉచితంగా ఆంగ్లమాధ్యమంలో విద్యనందించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంది. ఈ క్రమంలోనే గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభావంతులైన నిరుపేద పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తోంది. ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ఏకలవ్య ఆదర్శ గిరిజన గురుకుల పాఠశాల శాఖ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాలను మండలంలోని కనమనంబేడు గ్రామంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలలో మరుగుదొడ్లు లేక బహు భూమికి బహిరంగ ప్రదేశాలకు వెళుతున్నారు.క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యాబోధన, రుచికరమైన భోజనం, ఆడపిల్లలకు పూర్తిస్థాయి రక్షణ కల్పిస్తుండడంతో ఏడాదికేడాది ఏకలవ్య పాఠశాలలో సీట్ల భర్తీకి డిమాండ్ పెరుగుతోంది. నాలుగు జిల్లాలకు సంబంధించిన గిరిజన, యానాది, షెడ్యూల్ తెగల విద్యార్థుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మండలంలో ఏకలవ్య గిరిజన ఆదర్శ గురుకుల పాఠశాల సుమారు 20 కోట్ల పైబడి భవన నిర్మాణాలు ఏర్పాటు చేసి ఆధునిక పద్ధతిలో విద్యార్థులకు విద్యనందించడంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ ఏడాది విద్యార్థులు నూతన భవనంలోకి ప్రవేశించినప్పటికీ. విద్యార్థులకి బహుకు వెళ్లడానికి చెరువులు గుంటలలో కాల కృత్యాలు తీర్చుకుంటున్నారు, ఆరోగ్య రక్షణ మానవ హక్కు పాటించకుండా విద్యార్థుల పట్ల ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ దామోదర్ నాయుడు నిర్లక్ష్యం వహిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న ఏకలవ్య పాఠశాలలు విద్యార్థుల హాస్టళ్లు లోపభూయిష్టంగా తయారయ్యాయి. పలు సమస్యలతో కునారిల్లుతున్నాయి, విద్యార్థులు


2లో

## ఇంకా ఆరుబయటే బహిర్భూమేనా...

**(మొదటి పేజి తరువాయి)** వసతి గృహంలో ఉండడానికి సంక్షోభాన్ని అనుభవిస్తున్నారు. మారుమూల గ్రామీణ ప్రాంతాల నుంచి బిడ్డల భవిష్యత్తు కొరకు గురుకుల పాఠశాలలో చేర్పించిన విద్యార్థులు తల్లిదండ్రులు ప్రశాంతంగా ఉంటారు అనడానికి నిదర్శనం ఎక్కడ... పాఠశాలలో భద్రత కనిపించాల్సిందిపోయి భద్రతకు తూట్లు పొడుస్తూ ... భద్రతపై నిర్లక్ష్యం వహిస్తున్నారు, పాఠశాలకి ముందు భాగంలో ఉన్న చెరువు గుంటలోకి సుమారు పదిమంది విద్యార్థులు బహిర్భూమి వచ్చారు. ఈ గుంటలో 15 సంవత్సరాల క్రితం గ్రామానికి చెందిన ముగ్గురు విద్యార్థులు నీట మునిగి మృతి చెందిన సంఘటన గతంలో చోటుచేసుకుంది. కనీస సౌకర్యాలు ఉన్న బహిరంగ ప్రదేశానికి వెళ్లడం ఏమిటి ఆంతర్యం. ఏదైనా జరగరానిది జరిగితే తల్లిదండ్రులకు జవాబు దారితనం ఎవరిస్తారన్న విమర్శలు తలెత్తుతున్నాయి. సంబంధిత ట్రైబల్ వెల్ఫేర్ శాఖ అధికారులు స్పందించి విద్యార్థులకు భద్రత కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ప్రతి గ్రామానికి నిత్యం త్రీఫేస్ విద్యుత్ సరఫరా

**(మొదటి పేజి తరువాయి)** రుణపడి ఉంటానని అన్నారు. అలాగే గతంలో విద్యుత్ సర్వీసులు కోసం ధరఖాస్తులు చేసుకున్న వారికి మూడు నెలల వరకు గడువు ఉండేదని ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకుపోవడంతో 22 రోజుల్లోనే సర్వీసులు అందేలా చూడాలని మంత్రి ఆదేశించిట్లు గుర్తు చేశారు. అదే విధంగా గంగాధరనెల్లూరు నియోజకవర్గం ఎస్సీ నియోజకవర్గం కావడంతో ఎస్సీ, ఎస్టీ కాలనీలో వీధి దీపాలకు కావాల్సిన విద్యుత్ స్తంభాలను అందించి ఆదుకోవాలని తెలిపారు. అనంతరం నూతనంగా నిర్మాణం చేపట్టిన విద్యుత్ భవనాన్ని ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో జీడీనెల్లూరు సమన్వయకర్త కృపాలక్ష్మి, ఎంపీపీ లతబాలాజీ, మండల కన్వీనర్ శేఖర్రాజు. స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ. విద్యుత? సీజీఎం ధర్మని, ఎస్ఈ కృష్ణారెడ్డి, ఏస్ఎవొ శ్రీనివాసులు, డీఈ సివిల్ తిరుమల రావు. చిన్నరెడ్డెప్ప, గంగాధరరెడ్డి, ఏడీఈలు వేణుగోపాల్, నాగరాజు, ఏఈలు రియాజ్ అహమ్మద్, గిరి, రామాంజనేయులు, ఏవో ఆనందమ్మ, విద్యుత్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

### వైఎస్ఆర్ చేయూత

## మహిళల స్వయం సమృద్ధికి తోడ్పాటు

### తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

**తిరుపతి రూరల్ మండలంలో4వ విడత వైఎస్సార్ ఆసరా చెక్కు రూ.10.59 కోట్ల అందజేత**

**విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :** మహిళా సాధికారతకు, స్వయం సమృద్ధిని ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన పరివర్తన కార్యక్రమం వైఎస్సార్ చేయూత అని తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం తనపల్లిలో వైఎస్సార్ చేయూత 4వ విడత రూ.10.59 కోట్ల చెక్కును మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. తిరుపతి రూరల్ మండల పరిధిలో 5,648 మంది మహిళలకు రూ.10.59 కోట్లు వైఎస్సార్ చేయూత నిధులు విడుదలయ్యాయని తెలిపారు. వైఎస్సార్ చేయూత వంటి ప్రగతిశీల కార్యక్రమం మహిళలకు ఆర్థిక సాయాన్ని అందిస్తుందన్నారు. మహిళలు స్వశక్తిపై ఎదిగేందుకు, సుస్థిరమైన జీవనోపాధి పొందేందుకు తోడ్పాటును అందిస్తోందన్నారు. ఈ పథకం మహిళల జీవితాలను మెరుగుపరిచేందుకు అంకితం చేసినట్లు వివరించారు. 2020 ఆగస్టు 12న ప్రారంభించిన వైఎస్సార్ చేయూత పథకం కింద 45 నుంచి 60 సంవత్సరాల వయస్సు కలిగిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మహిళలకు అర్హుతల మేరకు ఏడాదికి రూ.18,750 చొప్పున అందజేస్తున్నట్లు తెలిపారు. ఇలా నాలుగు విడతల్లో రూ.75 వేల ఆర్థిక సహాయం అందిస్తామని సీఎం జగన్ మాటిచ్చారన్నారు. ఆ దిశగా నేడు నాలుగు విడతల చేయూతను అందించి మాట నిలుపుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యశోద, జెడ్పీటీసీ రత్నమ్మ, పంచాయతీ సర్పంచ్, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యు తో పాటు క్రీడలకు కూడా స్కూల్ ప్రాధాన్యత ఇస్తుంది

**విశాలాంధ్ర - గూడూరు:** పట్టణంలో స్కూల్ వార్షికోత్సవ స్పోర్ట్స్ మీట్ ను నిర్వహించారు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు చంద్రశేఖర్ క్రీడలను ప్రారంభించారు ఉత్సాహంగా క్రీడా పోటీలు జరిగాయి స్కూల్ ప్రిన్సిపాల్ శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు వాడడం వల్ల మానసిక శారీరక ఉల్లాసం పెరుగుతుందని స్కూల్ విద్యాతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు కార్యక్రమంలో కమలాకర్ ,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు .

## మహిళా అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే సంజీవయ్య

**ఓజిలి -విశాలాంధ్ర:** రాష్ట్ర మహిళల అభివృద్ధి వైసిపి ప్రభుత్వ చేయమని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో ఏపిఎం నిర్మల ఆధ్వర్యంలో జరిగిన వైయస్సార్ చేయూత కార్యక్రమంలో పాల్గొని మండలంలోని 2528 మంది అర్హులైన మహిళలకు 4 కోట్ల 74 లక్షలు వైయస్సార్ చేయూత చెక్కు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవయ్య మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే జరుగుతుందని ఆయన తెలియజేశారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధిపరిచేందుకు ఎస్సీ, ఎస్టీ ,బీసీ ,మైనార్టీ మహిళలకు వైఎస్ఆర్ చేయూత చెక్కులను పంపిణీ చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద ,బడుగు ,బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి నిరంతరం అయిన కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు అరుణారెడ్డి, వైసిపి మండల అధ్యక్షులు హరినాథ్ రెడ్డి, దేశి రెడ్డి మధుసూదన్ రెడ్డి, రాజారెడ్డి, పలువురు వైసిపి నాయకులు, పలువురు అధికారులు మండల సిబ్బంది, పొదుపు మహిళలు , సర్పంచులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వీ వైద్య కళాశాల రుయా ఆసుపత్రిలో గ్లకోమ వారోత్సవాలు

**విశాలాంధ్ర- తిరుపతి :** ఎస్వీ వైద్య కళాశాల రుయా ఆసుపత్రి కంటి విభాగము నందు గ్లకోమ వారోత్సవాలు మార్చి నెల 10 నుండి మార్చి 16వ తారీకు వరకు గ్లకోమ వ్యాధికి సంబంధించిన అవగాహన మరియు ఉచితముగా పరీక్షలు నిర్వహిస్తున్నారు. గ్లకోమవ్యాధిగ్రస్తులకు ఉచితముగా చుక్కల మందులు కూడా ఇవ్వబడుచున్నవి. ఈ గ్లకోమ వారోత్సవాలు నాలుగవ రోజైన బుధవారం ఎస్వీ వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు మరియు ప్రిన్సిపల్ ప్రారంభిస్తూ డాక్టర్ చంద్రశేఖరన్ మాట్లాడుతూ గ్లకోమ అనేది కళ్లకు సంబంధించిన వ్యాధి, కంటి లోపల పీడనము పెరిగి కంటి నరాన్ని చచ్చుబడి పోయేటట్లు చేస్తుంది. తద్వారా నెమ్మదిగా కనుచూపు తగ్గిపోతుంది. గ్లకోమా ప్రారంభ దశలో ఎటువంటి లక్షణాలు కనబడకపోవచ్చు.కాబట్టి ప్రతి ఒక్కరూ గ్లకోమ పరీక్షలను చేయించుకోవాలని ఈ సందర్భంగా అందరికి ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రుయా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ జి.రవి ప్రభు మాట్లాడుతూ గ్లకోమ ను ప్రారంభ దశలోనే కనుగొని నట్లయితే కంటి చూపును మనము కాపాడు కొనవచ్చునని ఆయన అన్నారు.గ్లకోమ వారోత్సవాలు సందర్భంగా గ్లకోమ పరీక్షలు ఎవరు చేయించుకోవాలి.అనే విషయాన్ని ఈ క్రింది విధంగా తెలిపారు. రక్తసంబంధీకులలో ఎవరైనా గ్లకోమ వ్యాధితో బాధపడుతున్నట్లయితే ఆ కుటుంబంలోని ప్రతి ఒక్కరు, పై పరీక్షలు అన్నీ నిర్వహించుకున్నట్లయితే వారి కంటి చూపును జాగ్రత్తగా కాపాడుకొని ప్రకృతిని, వారి యొక్క కుటుంబాన్ని చాలా ఆనందంగా చూస్తూ కడపగలరని, సమాజాన్ని ముందుకు నడపగలే శక్తి సామర్థ్యము వారి యొక్క కంటి చూపు మీదే ఉంటుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.కంటి చూపు వివాగాధిపతి డాక్టర్ చలపతి రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి కంటి చూపు అనేది చాలా ముఖ్యము , ఇలాంటి చిన్నచిన్న ఇబ్బందులు కలిగిన వెంటనే కంటి విభాగమునందు వైద్యులను వైద్య సిబ్బందిని, సంప్రదించి ప్రాథమిక దశలోనే వైద్యం తీసుకున్నట్లయితే వారి కంటి చూపు మెరుగుపడుతుందని, ఈ గ్లకోమ వారోత్సవాలు సందర్భంగా ఆయన ప్రతి ఒక్కరికి పిలుపునిచ్చారు.ఈ రోజే గ్లకోమ పరీక్షలు చేయించుకోండి, మీ కళ్ళను భద్రంగా కాపాడుకోండి, అని ఒక సందేశాన్ని తెలిపారు. మీకు రుయా ఆసుపత్రి కంటి విభాగము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని ఆయన అన్నారు.ఓపిలో మీ పేరు నమోదు చేసుకొని విభాగాధిపతిని సంప్రదించినట్లయితే, వైద్యం అందించడానికి ఎంతో అనుకూలంగా ఉంటుందని ఆయన అన్నారు. ప్రజలందరూ ఈ సదవకాశమును సద్వినియోగం పరుచుకోండి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి ఎస్ వి వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు (పరిపాలన), రుయా ఆసుపత్రి ఏ ఆర్ ఎం ఓ. డాక్టర్ హరికృష్ణ, జిల్లా బ్లైండ్నెస్ కంట్రోల్ సొసైటీ అధికారి డాక్టర్ మధు, అరవింద్ ఆసుపత్రి డాక్టర్ శ్రీనాథ్, డాక్టర్ సాధన, డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ లీలావతి, డాక్టర్ జ్ఞాన ప్రసూన, డాక్టర్ శ్రీ లక్ష్మి, డాక్టర్ హిమబిందు డాక్టర్ రామలక్ష్మి, ఎస్ వి వైద్య కళాశాల యూజి,పిజి, వైద్య విద్యార్థులు, అలైడ్ హెల్త్ సైన్సెస్ విద్యార్థులు, బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్ రమేష్, మరియు ఎస్ వి వైద్య కళాశాల పిఆర్ఓ వీర కిరణ్ పాల్గొన్నారు.

## 18 నుండి శ్రీవారి దర్శనం, ఆర్జితసేవా టికెట్ల కోటా విడుదల

**విశాలాంధ్ర - తిరుపతి :**తిరుమల శ్రీవారి భక్తుల సౌకర్యార్థం జూన్ నెలకు సంబంధించి ఆన్‌లైన్‌లోవిడుదల చేయనున్నదర్శనం,ఆర్జితసేవా టికెట్లు, శ్రీవారి సేవ కోటా వివరాలను టీటీడీ బుధవారం వెల్లడించింది. మార్చి 18వ తేదీ ఉదయం 10 నుండి 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల లక్కీడిప్ కోసం నమోదు చేసుకోవచ్చు. మార్చి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటలలోపు సొమ్ము చెల్లించి టికెట్లు ఖరారు చేసుకోవాల్సి ఉంటుంది.మార్చి 21వ తేదీ ఉదయం 10 గంటలకు శ్రీవారి ఆర్జితసేవలైన కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవా టికెట్ల కోటాను విడుదల చేస్తారు. జూన్ 19 నుండి 21వ తేదీ వరకు జరుగనున్న జ్యేష్టాభిషేకం ఉత్సవంలో పాల్గొనేందుకు మార్చి 21న ఉదయం 10 గంటలకు భక్తులకు అందుబాటులో ఉంచుతారు. మార్చి 21న మధ్యాహ్నం 3 గంటలకు శ్రీవారి వర్చువల్ సేవలైన కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవా టికెట్లు, దర్శన టికెట్ల కోటానువిడుదల చేస్తారు.మార్చి 23న ఉదయం 10 గంటలకు అంగప్రదక్షిణం టోకెన్లు అందుబాటులో ఉంటాయి. మార్చి 23న ఉదయం 11 గంటలకు శ్రీవాణి ట్రస్టు దాతల దర్శనం, గదుల కోటానువిడుదల చేస్తారు. మార్చి 23న మధ్యాహ్నం 3 గంటలకు వృద్ధులు, దివ్యాంగుల దర్శనటికెట్ల కోటాను విడుదల చేస్తారు. మార్చి 25న ఉదయం 10 గంటలకు రూ.300/- ప్రత్యేక ప్రవేశ దర్శన టకెట్లను భక్తులకు అందుబాటులో ఉంచుతారు.మార్చి 25న మధ్యాహ్నం 3 గంటలకు తిరుమల, తిరుపతిలోని గదుల కోటాను విడుదల చేస్తారు. మార్చి 27న ఉదయం 11 గంటలకు తిరుమల, తిరుపతిలోని శ్రీవారి సేవ కోటాను, అదేరోజు మధ్యాహ్నం 12 గంటలకు నవనీత సేవ కోటాను, మధ్యాహ్నం 1 గంటలకు పరకామణి సేవ కోటాను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచుతారు. https://ttdevasthanams.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా శ్రీవారి ఆర్జితసేవలు, దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలని టీటీడీ కోరడమైనది.

# ఏక్ భారత్ విభిన్న సంస్కృతుల మేళవింపు

## - త్రిపుర విద్యార్థుల బృందం తో జిల్లా కలెక్టర్ లక్ష్మీ శ

**విశాలాంధ్ర – తిరుపతి సిటీ:** తిరుపతి జిల్లా విద్య, వైద్య, పర్యాటక, టెంపుల్, పారిశ్రామిక హబ్ గా ఎన్నో అవకాశాలు గల జిల్లా అని, విభిన్న సంస్కృతి సాంప్రదాయాల సమ్మేళనం మన దేశ గొప్పదనం అని, ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమంలో భాగంగా వివిధ రాష్ట్రాల ప్రజల విభిన్న సంస్కృతి, సంప్రదాయాలను, ఇతర పరిజ్ఞాన విషయాలను తెలుసుకోవడానికి త్రిపుర నుండి వచ్చిన 45 మంది విద్యార్థుల బృందంతో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీ శ సమావేశం అయ్యారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఈ వినూత్న కార్యక్రమం ద్వారా వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలోని ప్రజలు ఆచరిస్తున్న సంస్కృతి, సంప్రదాయాల అభ్యాసాల పరిజ్ఞానం, రాష్ట్రాల మధ్య మెరుగైన అవగాహన సంబంధానికి దోహద పడుతుందని తెలిపారు. తద్వారా భారతదేశం ఐక్యత, సమగ్రతను బలోపేతం చేస్తాయని తెలిపారు. అనంతరం విద్యార్థులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం భాషా ప్రాతిపదికన ఏర్పడిన మొట్టమొదటి రాష్ట్రమని, పొట్టి శ్రీరాములు త్యాగ ఫలితంగా తెలుగు రాష్ట్రం ఏర్పడిందని, నేటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత ఏర్పడిన జిల్లాల పునర్వ్యవస్థీకరణ లో తిరుపతి జిల్లాగా ఆవిర్భవించిందని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము విభిన్న సంస్కృతులు, భౌగోళిక, వాతావరణ పరిస్థితులు కలిగి ఉన్నదని, ఉత్తర కోస్తా, తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలు, రాయలసీమ విభిన్న సంస్కృతులు, వాతావరణ, భౌగోళిక పరిస్థితులు గల తెలుగు జిల్లాలని తెలిపారు. రాయలసీమలో ఉన్నటువంటి తిరుపతి జిల్లా విద్యాహబ్ గా ఐఐటి, ఐజర్, ఐఐఐటి శ్రీసిటీ, కల్నరి ఇన్సిట్యూట్ తదితర ప్రముఖ విద్యాసంస్థలు ఉన్నాయని, అలాగే మెడికల్ హబ్ గా స్విమ్స్, టాటా స్వీకార్ క్యాన్సర్ ఆస్పత్రి, అరబిందో కంటి ఆసుపత్రి, బర్డ్స్ఆసుపత్రి తదితర వైద్య సదుపాయాలు కలిగి ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన ప్రజలకు చాలా ఉపయోగకరంగా ఉందని తెలిపారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం తిరుపతి జిల్లాలోనే ఉన్నదని, దీనితో పాటుగా శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం, శ్రీకాళహస్తి తదితర దేవాలయాలతో కూడిన టెంపుల్ సిటీ గా ప్రసిద్ధి చెందిందని, తిరుమల లడ్డు జియోగ్రాఫికల్ ఐడెంటిటీ పొందిందని, అలాగే వెంకటగిరి చీరలు దేశంలోనే ప్రసిద్ధిగాంచి వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రోడక్ట్ గా తిరుపతి జిల్లాలో ఉన్నదని తెలిపారు. పరిశ్రమల హబ్ గా వివిధ పరిశ్రమలు ఏర్పాటయ్యాయని, శ్రీసిటీ ఉందని, క్రిసిటీ ఏర్పాటు కానున్నదని విభిన్న సంస్కృతుల సమ్మేళనం మన దేశ గొప్పతనం అని, నేడు ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని, కృషి ఉంటే ఏదైనా సాధించవచ్చని అన్నారు. విద్యార్థులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేసి స్ఫూర్తిదాయకమైన సందేశం అందించారు. విద్యార్థులు భ్యవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆశాభావం వ్యక్తం చేస్తూ త్రిపుర బృందానికి జిల్లా కలెక్టర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమ ప్రారంభంలో ఐసర్ తిరుపతి అసోసియేట్ డీన్ (స్టూడెంట్ యాక్టివిటీస్) డా. వసుధారాణి దేవనాథన్ మాట్లాడుతూ భారత ప్రభుత్వ ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమంలో భాగంగా త్రిపురకు చెందిన 45 మంది విద్యార్థుల బృందం ఆంధ్రప్రదేశ్‌లో పర్యటిస్తున్నారని, వీరికి ఐసర్ తిరుపతి నోడల్ ఇన్‌స్టిట్యూషన్‌గా ఉందని తెలిపారు. ఈ విద్యార్థుల బృందం జిల్లాలోని షార్, ఎన్ఎఆర్ఎల్, శ్రీసిటీ, తిరుమల, గుడిమల్లం తదితర ప్రాంతాల్లో పర్యటించిందని, ఈ యువ సంగం కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులకు ఆతిథ్యం ఇవ్వడానికి, వారితో సంభాషించడానికి అంగీకరించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం ఐసర్ తిరుపతి డిప్యూటీ రిజిస్ట్రార్ ఇంద్రప్రీత్ సింగ్ కోహ్లీ, తిరుపతి అసోసియేట్ డీన్ జిల్లా కలెక్టర్ ను సత్కరించారు. జిల్లా కలెక్టర్ తో కలిసి వారందరూ గ్రూప్ ఫోటో దిగారు . ఈ కార్యక్రమంలో ఐజర్, తిరుపతి సీనియర్ ఇంజనీర్ శివకుమార్ కునా, డిప్యూటీ రిజిస్ట్రార్ హిమాన్షు శేఖర్, తదితర అధికారులు పాల్గొన్నారు.

# నిరంతరం ప్రజా సేవకు సంకల్పిస్తాం: మోహిత్ రెడ్డి

**విశాలాంధ్ర -తిరుపతి రూరల్** :చంద్రగిరి నియోజకవర్గం అభివృద్ధిలో రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలుస్తోందని తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ కులం, మతం, జాతి, పార్టీ లు చూడకుండా సంక్షేమ పథకాల లబ్ధి అందిస్తున్నట్లు తెలియజేశారు. అభివృద్ధిని మరింత పరుగులు పెట్టిస్తా.. సంక్షేమ పథకాలను నిర్విఘ్నంగా కొనసాగించేందుకు మీ కోసం.. మీ మోహిత్ గా అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. బుధవారం తిరుపతి రూరల్ మండలంలోని పలు పంచాయతీలలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చేతుల మీదుగా అట్టహాసంగా అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల పండుగ సాగింది. బ్రాహ్మణ పట్టు, పాడిపేట, ముళ్ళపూడి, తిరుచానూరు, పద్మావతీ పురం, శ్రీనివాసపురం, సాయి నగర్, ఓటేరు, కుంట్రపాకం, తనపల్లి, వేదాంత పురం, చిగురువాడ, కే.సి.పేట, దుర్గ సముద్రం, అవిలాల పంచాయతీలలో పలు అభివృద్ధి పనులను తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రారంభించారు. ప్రతి పంచాయతీలో పండుగ వాతావరణం నెలకొంది.. ప్రజల నుంచి పార్టీ శ్రేణులు నుంచి తుడా ఛైర్మెన్ కు ఘనంగా స్వాగతం లభించింది. పూలమాలలు, శాలువాలతో సత్కారాలు, హారతులు పట్టి ఆత్మీయతను కనబరిచారు. ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు. పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పద్మావతీపురంలో రూ.26 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. ఇక్కడ మొక్క నాటి నీరు పోశారు. ముళ్ల పూడిలో రూ.30 లక్షల సీసీ రోడ్డుకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమం,అభివృద్ధి కొనసాగేందుకు వైఎస్ఆర్సీపీ ప్రభుత్వాన్ని, సీఎం జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ఎన్నుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కుటుంబ సభ్యులుగా భావించి చంద్రగిరి నియోజకవర్గంలో చేపట్టే పాలన కొనసాగేందుకు ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను ఆదరించి ఆశీర్వదించండి.. అంటూ ప్రజలను కోరారు. ఏ ప్రభుత్వంలో జరగనంత అభివృద్ధి జగనన్న ప్రభుత్వంలో చోటుచేసుకుందన్నారు. ప్రతి పల్లె, ప్రతి వీధి, ప్రతి ఇళ్లు అభివృద్ధికి వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం సంకల్పించిందన్నారు. అందుకు అనుగుణంగా సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు వెల్లడించారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రజల అవసరాలకు అనుగుణంగా పంచాయతీల్లో సిమెంట్ బెంచీలు, రచ్చ బండలు నిర్మాణంతో పాత రోజులను గుర్తు చేస్తూ పల్లె ప్రజల మనసులు దోచుకున్నారని తెలియజేశారు. కరోనా కాలంలో సాయం, వరదలలో సహకారం, ప్రతి ఇంటికి కానుకలు అందించడం బాధ్యతగా స్వీకరించారని వివరించారు. ఇప్పటి వరకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నియోజకవర్గ ప్రజల కోసం ఎనలేని కృషి చేశారన్నారు. ఇప్పటి నుంచి ఆయన అడుగుజాడల్లో నడుస్తూ మీ కోసం.. మీ బిడ్డగా.. మీ మోహిత్ రెడ్డి నిరంతరంగా పరితపిస్తాడని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యశోద, వైస్ ఎంపీపీ విడుదల మాధవ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు హేమాద్రి రెడ్డి, ఎంపీటీసీ ఎక్స్ అఫిషియో సభ్యులు షేక్ హసీనా, ఆయా పంచాయతీల సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఒక్క అవకాశం ఇవ్వండి..

# నియోజకవర్గంను అభివృద్ధి చేస్తాం

## కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి ఆశావహులు బి.శివశంకర్

**విశాలాంధ్ర -పలమనేరు :** రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఒక్క అవకాశం ఇస్తే నియోజకవర్గం ను అన్ని రకాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తానని అసెంబ్లీ అభ్యర్థి ఆశావహులు బి .శివశంకర్ పేర్కొన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని రంగ బాబు సర్కిల్,సత్యగంగమ్మ గుడి, ఎం బి ఎస్ కాలనీ,,వైఎస్సార్ నగర,నందు పలమనేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయ కులు,మైనారిటీలు ,యువకులతో కలిసి ఇందిరమ్మ అభయం కరపత్రాలను ఇంటింటికీ తిరుగుతూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనూ, ఆంధ్రప్రదేశ్ లోనూ సామాజిక న్యాయం కనపడటం లేదని, అది కేవలం కాంగ్రెస్ పార్టీ హయాంలోనే జరిగేదని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ప్రతిఒక్కరికీ ఇందిరమ్మ అభయం కరపత్రాలను పంచుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి కుటుంబంలోని మహిళల బ్యాంకు ఖాతాలో 5000 రూపాయలు వేస్తారని ప్రజల బాధలు తెలిసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. మనరాష్ట్రంలో చంద్రబాబు నాయుడు బిజెపి కలిసి పొత్తులతో పోతుంటే, జగన్ మోహన్ రెడ్డి వెనుక నుండి పొత్తులో ఉంటారని మన రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిన ఈ పార్టీలను నమ్మవద్దని బి.శివశంకర్ కోరారు. కార్యక్రమంలో పిసిసి సభ్యులు ఫైరోజ్, పిసిసి సభ్యులు, చిత్తూరు జిల్లా కాంగ్రెస్ మైనారిటీ డిపార్ట్మెంట్ అధ్యక్షులు బి.ఇనాయతుల్లా ఖాన్, వి.కోట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆర్ భాస్కర్ రెడ్డి , స్థానిక నాయకులు సర్దార్, సాహెబ్ ఖాన్, టిప్పుసుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఔదార్యం

# నేటి విద్యార్థులకు ఆదర్శప్రాయం

**విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు :** గంగాధరనెల్లూరు జడ్పీ హైస్కూల్లో 1982-83 సం.లో 10వ తరగతి విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు తమ ఔదార్యాన్ని చాటుకుని నేటి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారు. ఈ విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులకు పరీక్షా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ భవిష్యత్తులో మాకు విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాల విద్యార్థుల విద్యాభివృద్ధికి మరిన్ని సేవలు అందిస్తామని అన్నారు. ఈ సందర్భంగా జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు హేమలత, ఇంచార్జ్ ఉపాధ్యాయుడు దినకరన్ పూర్వ విద్యార్థుల మరపురాని సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ప్రభాకర్ రెడ్డి, లోకనాథరెడ్డి, మధుసూదన్, నిత్యానందం, రవి నాయుడు, జయచంద్ర నాయుడు, జగన్ బాబు, తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం టిడిపి తోనే సాధ్యం

## పులివర్తి నాని సోదరి ధనలక్ష్మి

**విశాలాంధ్ర - పాకాల :** రాష్ట్రంలో పేదల సంక్షేమం టిడిపి తోనే సాధ్యమవుతుందని చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ పులివర్తి నాని సోదరి ధనలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం పాకాల మండలం లోని ఉప్పరపల్లి గ్రామపంచాయతీలో మూడవ రోజు ధనలక్ష్మి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు కు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూరినేని వారి పల్లి ,ఉప్పరపల్లి , అగ్రహారం గ్రామాలలో ఇంటి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను గురించి వివరించారు. మిని మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమవుతుందని తెలియజేశారు. చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధికి పులి వర్తి నాని కృషి చేస్తారని కావున వచ్చే ఎన్నికలలో నానిని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా సయ్యద్ గఫూర్

**విశాలాంధ్ర - గూడూరు :** గూడూరు పట్టణానికి చెందిన సయ్యద్ గఫూర్ వైసీపీ రాష్ట్ర కార్యదర్శిగా ఎంపికయ్యారు. గతంలో గూడూరు నియోజకవర్గ మైనిరిటీ సెల్ అధ్యక్షుడుగా గఫూర్ సేవలందించారు. ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు అనుచరడిగా ఉంటూ మైనారిటీల సమస్యల పరిష్కారానికి చొరవ చూపారు. దీంతో ఎమ్మెల్యే వర ప్రసాద్ షాదీ మంజిల్ అధ్యక్షుడిగా, తిరుపతి జిల్లా వక్ఫ్ బోర్డ్ వైస్ ప్రెసిడెంట్ గా అవకాశం కల్పించారు. ప్రస్తుతం గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, మైనారిటీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఖాదర్ బాషల సహకారంతో గఫూర్ రాష్ట్ర కార్యదర్శిగా ఎంపికయ్యారు. దీంతో గూడూరు పట్టణ మైనారిటీ సోదరులు గఫూర్ కు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా గఫూర్ మాట్లాడుతూ పార్టీ ఇచ్చిన పదవులకు న్యాయం చేస్తామన్నారు. మైనారిటీలకు ప్రభుత్వం అందించే పథకాలన్నీ వంద శాతం అందేలా కృషి చేస్తామన్నారు. రాష్ట్ర కార్యదర్శిగా ఎంపికయ్యేందుకు సహకరించిన అగ్ర నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## కవయిత్రి మొల్లమాంబ విగ్రహానికి పాలాభిషేకం

**విశాలాంధ్ర - తిరుపతి సిటీ:** తొలి తెలుగు కవయిత్రి మొల్లమాంబ జీవితం మహిళలకు ఆదర్శనీయమని "రాయలసీమ రంగస్థలి" ఛైర్మన్ అండ్ బీజేపీ రాష్ట్ర నేత గుండాల గోపీనాథ్ రెడ్డి అన్నారు. కవయిత్రి మొల్లమాంబా 529 వ జయంతి వేడుకలను మొల్లమాంబ కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షులు కేశవ్ వడియార్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మహతి కలక్షేత్రం సమీపంలో ని మొల్ల విగ్రహం కు రాయలసీమ రంగస్థలి చైర్మన్ గూండాల గోపినాథ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగులో మొల్ల రామాయణంగా ప్రసిద్ధి చెందిన రామాయణంను వ్రాసిన కవత్రి మొల్లమాంబ 16వ శతాబ్దంలో శ్రీకృష్ణదేవ రాయుల కాలంలో జీవించిందని అన్నారు. ఆనాటి కాలంలోనే కవయిత్రి మొల్ల సరళమైన తెలుగు భాషలో రచనలు చేసి ప్రసిద్ధికెక్కిందన్నారు. 2017లో భారత ప్రభుత్వం మొల్లమాంబా జ్ఞాపకార్థం తపాళా బిళ్ళపై ఆమె చిత్రాన్ని ముద్రించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కవయిత్రి మొల్లమాంబ సాహితీ పీఠం చైర్మన్ కేశవ ఒడియార్, రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపీనాథ్, కార్యదర్శి కేవన్ రాజ, సభ్యులు తొండమునాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, శ్యాంబోలా హరినాథ్, సురేష్ స్వామి, రవి యాదవ్, టీచర్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## యువత ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

### తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

**విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :** ప్రజాస్వామ్యంలో యువత ఓటు హక్కును తప్పక వినియోగించు కోవాలని తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కోరారు.బుధవారం తిరుపతి రూరల్ మండలం పరిధిలోని కుంట్రపాకంలో శ్రీ మహిళా విశ్వవిద్యాలయం ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ఓటు హక్కుపై అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్క యువత ఎన్నికల్లో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఎన్నికల్లో అభివృద్ధి,సంక్షేమం సమర్థవంతంగా అందిస్తూ.. మంచి పాలకులను ఎన్నుకునేలా తల్లిదండ్రులు, మిత్రులు, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉద్యర్తలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ కో - ఆర్డినేటర్, సర్పంచ్ పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన మహిళ హొంగార్డు

### - రూ.5 లక్షల చెక్కును అందజేసిన జిల్లా ఎస్పీ

**విశాలాంధ్ర -తిరుపతి సిటీ:** జిల్లా పోలీసు ఆసు పత్రిలో పనిచేస్తూ పదవీ విరమణ పొందిన మహిళ హొంగార్డు సి.తులసిని జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా తులసి విశేష సేవలకు కానుకగా జిల్లా హొంగార్డులందరూ తమ ఒక్కరోజు వేతనాన్ని ఇచ్చి, రూ.5 లక్షల రూపాయలను ఆర్థిక సహాయంగా అందించి, తమ ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. సంబంధిత చెక్కును జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ పదవి విరమణ పొందిన మహిళా హొంగార్డు తులసికి అందజేశారు. మంచి మనసుతో ముందుకు వచ్చిన జిల్లా హొంగార్డ్స్ అందరిని జిల్లా ఎస్పీ అభినందిం చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) వెంకట్రావు, హొంగార్డ్స్ డీఎస్పీ చిరంజీవి, ఆర్.ఐ పోతురాజు, హొంగార్డ్స్ ఇంచార్జ్ చార్లెస్ పాల్గొన్నారు.

## సదాశివ హుండీ లెక్కింపు : ఆదాయంగా రూ.12.36.000లు

**విశాలాంధ్ర - పుత్తూరు టౌన్:** వడమల పేట మండలం మహాశివరాత్రి సందర్భంగా సదాశివకోనకు భక్తుల ద్వారా వచ్చినట్టు వంటి ఆదాయం వడమాల పేట మండలం సదాశివ కోన లో మహాశివరాత్రి సందర్భంగా గుడికి భక్తుల ద్వారా రూ 12,36,000 ఆదాయం వచ్చినట్టు దేవస్థానం చైర్మన్ యం.ఎ.జయచంద్రన్ తెలియజేశారుఈ గుడి ఎండోమెంట్ అయినప్పుడు నుంచి భక్తులకు సర్వదర్శనము ఉండేది కాదు ఈ సంవత్సరం మొదలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక , సాంస్కృతిక వ్యవహారాల యువజన సర్వీసులు క్రీడా శాఖ మంత్రి ఆర్.కే.రోజా సెల్వమణి ప్రయత్నాలతో భక్తులకు సర్వదర్శనం ఏర్పాటు చేయడమైనది.తలనీలాలు వెంట్రు కల వేలం ద్వారా 1,73,000 రూపాయిలు, అభిషేకము, సేవా టికెట్లు ద్వారా 1,97,000 రూపాయిలు, మరియు అమ్మవారి కోన గుడి, శివాలయం గుడి హుండీ వసూలు 10,16,290. రూపాయిలు. ఇందులో ఒకే వ్యక్తి ద్వారా రూ2000 కరెన్సీ చెల్లని నోట్లు ఎలుకలు కొరికినటువంటివి 75 నోట్లు అనగా 1,50,000 రూపాయలు భక్తుల ద్వారా వచ్చి ఉన్నాయని ఆలయ అధికారి ఈఓ కోటి రామచంద్రారెడ్డి ఫెస్టివల్ స్పెషల్ ఆఫీసర్ సుబ్రమణ్యం నాయుడు చైర్మన్ యం.ఎ.జయచంద్రన్ తెలియజేశారు. సమావేశంలో బోర్డు డైరెక్టర్లుఎస్.ఎన్ .గోపిరమణ, టి.వాసుదేవ రెడ్డి జి. ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ఈవీఎం ఓటింగ్ సిస్టంలో

# కంట్రోల్ యూనిట్ నిర్వహణ బాధ్యత ప్రిసైడింగ్ అధికారిదే

## ఈవీఎంపై సెక్టోరల్ శిక్షణ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి నరసింహులు

**విశాలాంధ్ర- సత్యవేడు:** ఈవీఎం ఓటింగ్ సిస్టంలో కంట్రోల్ యూనిట్ నిర్వహణ బాధ్యత సంబంధిత ప్రిసైడింగ్ అధికారిదే నని తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి నరసింహులు చెప్పారు. బుధవారం స్థానిక ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలో స్థానిక అసిస్టెంట్ ఎన్నికల అధికారి,తహసిల్దారు రామాంజనేయులు ఆధ్వర్యంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల ఆపరేటింగ్ పై సెక్టోరల్ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఓ నరసింహులు మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు ప్రపంచవ్యాప్తంగా అందుబాటు లో ఉన్న మెథడాలజీలో ఒకటి అన్నారు.ఇందులో ప్రధానంగా బ్యాలెట్ యూనిట్,కంట్రోల్ యూనిట్తో పాటు ఓటర్ వెరిఫైబుల్ పేపర్ ఆడిట్ ట్రయల్( వివిప్యాట్) ఉంటుందన్నారు. ఓటింగ్ కంపార్ట్మెంట్ లోపల బ్యాలెట్ యూనిట్లు వివిప్యాట్స్ ఉంచబడతాయన్నారు.కంట్రోల్ యూనిట్ ఇన్ఛార్జ్ పోలింగ్ అధికారి కంట్రోల్ యూనిట్లోని బ్యాలెట్ బటన్ నొక్కడం ద్వారా ఎలక్ట్రానిక్ బ్యాలెట్ను విడుదల చేస్తారన్నారు.ఇది ఓటరు ఎంపిక చేసుకున్న అభ్యర్థికి ఎదురుగా బ్యాలెట్ యూనిట్లోని బ్లూ బటన్ అభ్యర్థి బటన్ను నొక్కడం ద్వారా ఓటు వేయడానికి వీలు కల్పించడం జరుగుతుందన్నారు. ఓటరు బ్యాలెట్ యూనిట్లో ఎంపిక చేసుకున్న అభ్యర్థికి ఎదురుగా బటన్ను నొక్కినప్పుడు,బియులో ఎంచుకున్న అభ్యర్థి బటన్కు ఎదురుగా ఎరుపు లెడ్ మెరుస్తుందని గుర్తు చేశారు.తదనంతరం ఎంపిక చేసుకున్న అభ్యర్థి యొక్క సీరియల్ నంబర్, పేరు మరియు చిహ్నాన్ని చూపించే పేపర్ స్లిప్ వివిప్యాట్ పారదర్శక విండో ద్వారా సుమారు 7 సెకన్ల పాటు కనిపిస్తుందని పేర్కొన్నారు.అందువల్ల ఓటరు ముద్రించిన స్లిప్ సైతం చూసే అవకాశం ఉందన్నారు.తద్వారా ఎంపిక ప్రకారం ఓటు వేయబడిందని ప్రతి ఓటరు ధ్రువీకరించుకోవడానికి వీలవుతుందన్నారు. అనంతరం ఆటోమేటిగ్గా ప్రింటెడ్ పేపర్ స్లిప్ వివిప్యాట్ సీల్డ్ డ్రావ్ బాక్స్లో పడుతుందన్నారు.అదే సమయంలో కంట్రోల్ యూనిట్ నుండి బిగ్గరగా బీప్ శబ్దం వినిపిస్తుందన్నారు.ఇది ఓటు విజయవంతంగా నమోదు చేయబడిందని నిర్ధారించు కోవచ్చునన్నారు. అందువల్ల ఈవీయంలో ఓటు వేయడానికి ఎటువంటి సాంకేతిక పరిజ్ఞానం అవసరం లేదన్నారు. సానిక తహసిల్దారు రామాంజనేయులు మాట్లాడుతూ ఈవీఎం ఓటింగ్ సిస్టంలో అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. బటన్ను నొక్కడం ద్వారా ఓటు వేయడం జరుగుతుంది కాబట్టి పేపర్ బ్యాలెట్ విధానంలో వలె ఇక్కడ చెల్లని ఓటుకు ఆస్కారం లేదన్నారు. ఈవీఎం ఓటింగ్ సిస్టమ్ ఎట్టి పరిస్థితుల్లోనూ నిమిషానికి 4 కంటే ఎక్కువ ఓట్లను అనుమతించదన్నారు.పోల్ ముగిసే సమయానికి క్లోజ్ బటన్ నొక్కిన తర్వాత ఓటు వేసే అవకాశం మళ్లీ ఉండదన్నారు. అందువల్ల ఈవీఎం నిర్వహణపై సెక్టోరల్ అధికారులు అందరూ అవగాహన పెంచుకోవాలన్నారు.ఈ నేపథ్యంలో శ్రీధర్ రాజు, సుబ్ర మణ్యం, ఈశ్వరయ్య,బాలకృష్ణయ్య,చిన్నబాబు,మునిమోహన్, మోహి ద్దీన్, భాస్కర్ తదితర శిక్షకులు ఈవీఎంల నిర్వాణ,తదితర అంశా లపై సెక్టోరల్ అధికారులకు ప్రయోగాత్మకంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్ర మానికి ఎంపీడీవో చంద్రశేఖర్,ఎంఈఓ రవి నియోజకవర్గంలోనే తహసి ల్దార్లు శంకరరావు,హుస్సేన్ సాహెబ్,శ్రీరాములునాయర్, ఉదయ భారతి, అలీ ఖాన్,స్థానిక రెవెన్యూ డిటి రవిచంద్రబాబు,ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ సురేష్,వీఆర్వో ఇళయరాజా, పలువురు బిఎల్ఓలు పాల్గొన్నారు.

## 9 బెటాలియంలో కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు

**విశాలాంధ్ర- వెంకటగిరి:** 9వ బెటాలియన్ లో కవయిత్రి "ఆటుకూరి మొల్ల" జయంతి కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అడిషనల్ కమాండెంట్ ఎం అరుణ్ బోస్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ ఎంఎల్ మనోహర్ ఇతర ఆఫీసర్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు. ముఖ్య అతిథి అరుణ్ బోస్ మాట్లాడుతూ అటుకూరి మొల్ల గురించి ఆమె తెలుగు భాషలో రామాయణాన్ని రచించిందని ఆమె గురించి గొప్పగా మాట్లాడారు.

## ప్రభుత్వ ఉద్యోగిపై దాడిని ఖండించిన ఉద్యోగ సంఘాలు

**విశాలాంధ్ర- పలమనేరు :** పలమనేరు మున్సిపాలిటీ పరిధిలో టీఎస్ అగ్రహారం వార్డు సచివాలయం నందు వార్డ్ వెల్ఫేర్ సెక్రటరీగా పనిచేస్తున్న జి. ఆనంద్, ప్రభుత్వం చెయ్యమని చెప్పిన విధులకు హాజరు కావాలని అదే సచివాలయం నందు వాలంటీర్ గా పనిచేస్తున్న సురేష్ కుమార్ ను గత ఆదివారం 10వ తేదీన అడిగితే , ఆ వాలంటీర్,సదరు ఉద్యోగిని పరుష పదజాలంతో దోషించడమే కాకుండా ఉద్యోగి ఇంటి వద్దకు మరో నలుగురు వ్యక్తులతో కలిసి వెళ్లి కర్రలతో, ముష్టి ఘాతాలతో భౌతిక దాడి కి పాల్పడ్డారు. ఈ క్రమంలో ఉద్యోగి ఎడమ కన్ను, ఛాతీ వద్ద గాయాలయ్యాయి. ఈ మేరకు భాధితుడు అదే రోజు పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స పొందాడు. బాధిత ఉద్యోగి పలమనేరు మున్సిపల్ కమీషనర్ కు, స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు పై న్యాయం జరగనందున,.తగు చర్యల కొరకు పలమనేరు ఎన్జీజిఒ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యోగులు ఆందోళన చేపడుతూ పలమనేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, మున్సిపల్ కమీషనర్ ఎన్.వి.రమనారెడ్డిలను కలిసి ఫిర్యాదు అందజేశారు. దీనిపై స్పందించిన అధికారులు కేసు నమోదు చేసి చట్ట పరంగా చర్యలు తీసుకోనున్నట్లు ఉద్యోగ సంఘాల నాయకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలమనేరు ఏపీ ఎన్జీవో సంఘం అధ్యక్షుడు ఆనందబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీపతి యాదవ్, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్ హరి, జిల్లా అధ్యక్షుడు రమణ, ఉద్యోగ సంఘ నాయకులు హైదర్, జలంధర్, మురళి, పుష్ప,గీతాంజలి, కళావతి, బాధిత ఉద్యోగి ఆనంద్ పెద్ద ఎత్తున ఉద్యోగులు పాల్గొన్నారు.

## వైయస్ఆర్ చేయూత నిధుల పంపిణీ

**విశాలాంధ్ర -బాలాయపల్లి :** మండలంలో వైయస్సార్ చేయూత నాలుగవ విడత నిధులను పంపిణీ చేశారు. మండలకేంద్రంలోని ఎంపీడీఓ ఆఫీస్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మండలంలోని 2076 మంది లబ్దిదారులకు ఒక్కొక్కరికి 18,750 చొప్పున మొత్తం మూడు కోట్ల ఎనభై తొమ్మిది లక్షల ఇరవై ఐదు వేలు రూపాయల నిధులను అందజేశారు ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి రావి దేవికా చౌదరి, వైస్సార్సీపీ జిల్లా మహిళా కార్యదర్శి కాటూరు రామ తులసి రెడ్డి, వైస్సార్సకేపీ ఏపీఎం జమునా రాణి,సీసీ లు ఇందిరా, వెంకటరమణ, మంజుల, మమత,వి వో ఏ లు మమత, హారిక, సుమతి, కోమల, భాగ్యమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ సెక్యూరిటీ సిబ్బందికి జీతాలు చెల్లించండి

**విశాలాంధ్ర -శ్రీకాళహస్తి:** శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో పని చేసే సెక్యూరిటీ సిబ్బందికి మూడు మాసాలుగా వేతనాలు చెల్లించక పోవడంతో వారు ఇబ్బందులు పడుతున్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సమయంలో కూడా వేతనాలు చెల్లించకుండా తమ వద్ద విధులు చేయించుకుంటున్నారని వారు వాపోతున్నారు. ముక్కంటి ఆలయంలో ప్రస్తుతం 185మంది సెక్యూరిటీ సిబ్బంది పని చేస్తున్నారు. వీరంతా కూడా వేతనాలు రాక అప్పులు చేసి కుటుంబాన్ని పోషించుకోవాల్సి వస్తోంది. ముక్కంటి ఆలయ అధికారులు ఇకనైనా స్పందించి సెక్యూరిటీ సిబ్బందికి వేతనం చెల్లించాల్సి ఉంది. కాగా ఈ విషయమై ఆలయ సీఎస్వో నాగభూషణ్ యాదవ్ ను వివరణ కోరగా... ఆలయం తరపున సెక్యూరిటీ సిబ్బందికి వేతనం చెల్లించామని... ఆ ఏజన్సీలో సమస్య ఉంటే పరిష్కరిస్తామన్నారు.

## శంకరయ్య అంత్యక్రియలకు ఆర్థికసాయం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : రిటైర్డ్ కార్యదర్శి (గ్రేడ్-3) ఎ.శంకరయ్య అంత్యక్రియలకు సర్వీసు పెన్షనర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ రూ.25 వేలు ఆర్థికసాయం అందించారు. అరవ కోతూరు గ్రామానికి చెందిన శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ, నాగలాపురం సర్వీసు పెన్షనర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ రిటైర్డ్ కార్యదర్శి (గ్రేడ్-3) ఎ.శంకరయ్య మంగళవారం రాత్రి స్వర్గస్తులైనారు. వారి అంత్యక్రియలకు ప్రభుత్వ నిబంధనల మేరకు రూ. 25,000 లను వ్యవసాయ మార్కెట్ కమిటీ, శ్రీకాళహస్తి వారు వారి సతీమణి ఎ. మస్తానమ్మకు అందజేసారు. ఎ శంకరయ్య పార్థివదేహానికి మార్కెట్ కమిటీ చైర్మన్ మధు రెడ్డి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేసిన వారిలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మధు రెడ్డితోపాటు కార్యదర్శి సెల్వకుమారి, ఇమ్రాన్, సూపర్వైజర్లు సుబ్రమణ్యం, శివ రెడ్డి, కలప తదితరులు ఉన్నారు.

## మానవుని జీవితంలో వైజ్ఞానిక శాస్త్రం ఓ వెలుగు లాంటిది

### - డా.బి. హితేంద్రనాథ్ రెడ్డి

విశాలాంధ్ర - చంద్రగిరి: సాంప్రదాయాలు కట్టుబాట్లు మూఢనమ్మకాలు వంటి చీకట్లో మగ్గిపోతున్న మానవ జీవితంలో వైజ్ఞానిక శాస్త్రం ఓ వెలుగులా అనేకమంది జీవితాలలో వెలుగు నింపిందని బ్లూమింగ్ బడ్స్ అధినేత డాక్టర్ బి. హితేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. మన పిల్లలను ప్రోత్సహించటం ద్వారా భవిష్యత్తులో గొప్ప ఆవిష్కరణలు వచ్చి అవి మన దేశ పురోగతికి ఉపయోగపడతాయని ఆయన వివరించారు. బుధవారం స్థానిక చంద్రగిరి ఆర్.ఎఫ్ రోడ్ లోని బ్లూమింగ్ బడ్స్ పాఠశాల నందు సైన్స్-ఎక్స్పో-2024 అనే వైజ్ఞానిక ప్రదర్శనను అంబరాన్ని అంటేలా అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని చంద్రగిరి మండల విద్యాశాఖ అధికారి ఎస్.లలిత కుమారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఇందులో విద్యార్థినీ విద్యార్థులు తమ సైన్స్ నమూనాలను(సైన్స్ ప్రాజెక్టులు) ప్రదర్శించారు. విద్యార్థులు సైన్స్ (వైజ్ఞానిక శాస్త్రం) పైన ఉన్న ఆసక్తికి తమ ఆలోచనలకు సృజనాత్మకతను జోడించి వారి నైపుణ్యతను ప్రదర్శించారు. ఇందులో ప్రధానంగా చంద్రయాన్ -3 ప్రాజెక్ట్, డ్రిప్ ఇరిగేషన్ సిస్టమ్, సేవ్ ఎర్త్ ప్రాజెక్ట్, ఎల్పీజీ ప్రొడ్యూసింగ్ సిస్టమ్, గ్రీన్ హౌసింగ్ ఆటోమేషన్, మరియు విండ్ పవర్ జనరేషన్ లాంటి భవిష్యత్తులో ఉపయోగకరమైన అనేక సాంకేతిక నమూనాలను విద్యార్థులు ప్రదర్శించారు. వీటిని మండల విద్యాశాఖ అధికారి ఎస్.లలిత కుమారి మరియు పిల్లల తల్లిదండ్రులు తిలకించి విద్యార్థుల నమూనాలను పరిశీలించి వాటిగురించి అడిగి తెలుసుకొని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వేణుగోపాల్, ఉపాధ్యాయులు,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కేంద్రంలో నరేంద్ర మోదీని, రాష్ట్రంలో మహాకూటమిని గెలిపించాలి

### బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్

విశాలాంధ్ర - గూడూరు : గిద్దలూరు మనోజ్ కుమార్ అధ్యక్షతలో బుధవారం గూడూరులో యువతతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోదీని, రాష్ట్రంలో మహాకూటమిని గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో రాక్షసపాలనను అంతమొందించడానికి మహా కూటమిగా బిజెపి, జనసేన, టిడిపి కూటమిగా ఏర్పడి పోటీ చేస్తుందని అందరూ మహాకూటమిని గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షులు శివశంకర్, గూడూరు బిజెపి విస్తారక్ సుధాకర్ రాజు, బీజేవైఎం చిల్లకూరు మండల అధ్యక్షులు కమల్, నవీన్, కిరణ్ మహేష్, శశి, ప్రదీప్, ప్రశాంత్, అనిల్, యువత పాల్గొన్నారు.

# సరస్వతీ నిలయాలకు పునర్జీవం పోసిన సీఎం జగన్ :నారాయణ స్వామి

విశాలాంధ్ర-కార్వేటినగరం :సరస్వతీ నిలయాలుగా విరాజిలుతున్న ప్రభుత్వ పాఠశాలలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి పునర్జీవం పోశారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి అన్నారు. బుధవారం మండలంలో నాడు-నేడు పథకం ద్వారా ఆధునీకరించిన ప్రభుత్వ పాఠశాలలు, ఆర్బీకే, సచివాలయం, సదాశివేశ్వరస్వామి ఆలయం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాలను ఎంపీపీ లత, మండల పార్టీ కన్వీనర్ శేఖర్రాజు, స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ ఆధ్వర్యంలో ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ సీఎం జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మన బడి నాడు-నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్ది పేద విద్యార్థుల బతుకులో ఉన్నత ఆశయాలను నింపారని తెలిపారు. ప్రైవేటు పాఠశాల తరహాలో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశపెట్టి. ప్రతి పేద బిడ్డ ఆంగ్లభాషలో రాణించి అగ్రరాజ్యాల్లో ఉద్యోగాలు చేయాలన్న కలలు జగనన్న సారథ్యంలో త్వరలో నెరవేరనుందని గుర్తు చేశారు.గత ప్రభుత్వాల్లో ప్రభుత్వ పాఠశాలలు పూరిపాకల్లా ఉంటే, నేడు కార్పొరేట్ పాఠశాలల తలదన్నేలా రూపుదిద్దుకున్నాయని అన్నారు. నాడు స్వాతంత్ర్య సమర యోధుడు జాతిపిత మహాత్మగాంధీ కన్న గ్రామ స్వరాజ్యం కలలు నేడు సీఎం జగనన్న నెరవేర్చారని గుర్తు చేశారు.

## రాణీ మహల్‌కు మహర్దశ

సంస్థానాధీశులు 4 వందల సంవత్సరాల క్రితం నిర్మాణం చేపట్టిన చారిత్రక కట్టడం రాణీమహల్ ను చంద్రగిరి కోట తరహాల్లో ఆధునీకరించి సీఎం జగనన్న పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కంకణం కట్టుకున్నారని తెలిపారు. అదే విధంగా సంస్థానాధీశులు కళాకండాలు ఉట్టిపడేలా 14 ఎకరాల్లో నిర్మాణం చేపట్టిన స్కంధ పుష్కరిణిలో నీరాలి మండపం నిర్మాణం చేసి నగర వాసుల చిరకాల కోరికను నెరవేర్చిన ఘనత కూడా జగనన్నకే దక్కుతుందన్నారు. సంక్షేమ పథకాలు మళ్లీ అర్హులందరికీ అందాలంటే త్వరలో జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ప్రభుత్వాని ఆదరించి గెలిపించి సీఎం జగనన్నను ముఖ్యమంత్రిగా చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గం సమన్వయ కర్త కళత్తూరు కృపాలక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, మండల కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్రెడ్డి, సింగిల్ అధ్యక్షుడు లోకనాథరెడ్డి, విశ్రాంతి తుడా ప్లానింగ్ అధికారి కృష్ణారెడ్డి, సుబ్బులు రాజు, మాజీ ఏఎంసీ చైర్మన్ కృష్ణయాదవ్,చందురాజు, ధనశేఖర్వర్మ, శేషాద్రి. పట్టాభిరెడ్డి, గుణవతీలోకనాథనాయుడు, మురళీకృష్ణారెడ్డి, మురగయ్య. జేజేలురెడ్డి, గోపినాథ్, డీఈవో(తిరుపతి) శేఖర్, ఎంఈవో మనోజ్కుమార్, ఏఈ నాగభూషణం పలువురు సర్పంచ్ లు, ఎంపీటీసీలు, 'కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన తులసి రాజన్

విశాలాంధ్ర - రేణిగుంట : అంబేద్కర్ విగ్రహాన్ని సీపీఐ నాయకుడు తులసి రాజన్ ఆవిష్కరించారు. రేణిగుంట మండలం, రేణిగుంట పంచాయతీ పరిధిలో బైపాస్ రహదారి పత్నికులం ప్రాంతంలో యువకులందరూ ఏకమై రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దళిత సంఘము ఐక్యవేదిక, సీపీఐ నాయకుడు జె. తులసి రాజన్ మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా అన్ని చట్టాలు అమలు అవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ బీసీ , మైనార్టీ వర్గాలకు, అనేకమైన రిజర్వేషన్లను కల్పించిన మహనేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. కావున ఈ ప్రాంతంలో కూడా అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం అన్నది ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. ఈ ప్రాంతంలో దాదాపు దళితులు వెయ్యి కుటుంబాలకు పైగా కాపురం ఉన్నట్టు ఆయన తెలియపారు. ఈ ప్రాంతంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం ఉండడం అన్నది ఎంతో ప్రయోజనం కరమని రాబోయే కాలంలో దళిత వర్గాలకు ఎంతో ఉపయోగకరంగా ఉండే విధంగా ఈ ప్రాంతంలో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించారు. కులాలు, మతాలకు, అతీతంగా ఈ ప్రాంతం అభివృద్ధి కొరకు బి.ఆర్ అంబేద్కర్ సంఘం తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా వసంతోత్సవం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా 11వ రోజైన బుధవారం వసంతోత్సవ కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఇందులో భాగంగా నూతన వధూవరులైన గంగాభవానీ సమేత శ్రీకాళహస్తీశ్వరుడు, జ్ఞాన ప్రసూనాంబ అమ్మవార్ల ఉత్సవ మూర్తులను వసంతోత్సవ మండపంలో ఉంచారు. స్వామి, అమ్మవార్లకు క్షీర, నారికేళ, చందన, పంచామృత, నదీ పుణ్య జలాలతో అభిషేకాలు నిర్వహించారు. అభిషేకాల అనంతరం స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు జరిపి కర్పూర హారతులు సమర్పించారు. అదేవిధంగా స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను పురవీధుల్లో ఊరేగించారు. ఇక మధ్యాహ్నం సూర్య పుష్కరిణి వద్ద త్రిశూల స్నానం చేయించారు. త్రిశూలానానికి శాస్త్రోక్తంగా అభిషేకాలు నిర్వహించారు.నేడు పల్లకీ సేవ శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని 12వ రోజైన గురువారం రాత్రి పల్లకిసేవ నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా శివ పార్వతులు పల్లకీల్లో పురవీధుల్లో ఊరేగనున్నారు.

## వైభవంగా ముగిసిన గంగమ్మ జాతర

విశాలాంధ్ర - కార్వేటినగరం : మండలంలోని ఆర్కే బీబీపేట గ్రామంలో గంగమ్మ జాతర బుధవారం వైభవంగా ముగిసింది. మంగళవారం రాత్రి ప్రతి ఇంట గంగమ్మకు కర్పూర హారతులు పట్టి భక్తులు, మొక్కులు తీర్చుకున్నారు. జాతర సందర్భంగా యువకులు వివిధ వేషధారణలో పలువురిని ఆకట్టుకున్నారు. జాతర సందర్భంగా గ్రామ మొత్తం విద్యుత్ దీపాలతో నిండిపోయింది. వివిధ గ్రామాల నుండి గంగమ్మను భక్తులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. జాతర నిర్వాహకులు నెల వాయి వెంకట్ రెడ్డి గోవర్ధన్ శెట్టి వైభవంగా నిర్వహించారు.

## నాయీ బ్రాహ్మణులను అభివృద్ధి చేస్తాం

### -బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: నాయీ బ్రాహ్మణ కుటుంబాలను అభివృద్ధి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు. నాయీ బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం అవిశ్రాంతంగా కృషి చేస్తున్న శ్రీకాళహస్తికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త కోట చంద్రశేఖర్ ను నాయీ బ్రాహ్మణ సాధికార సమితి, తిరుపతి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్గా నియమిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను సుధీర్ రెడ్డి బుధవారం చంద్రశేఖర్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాయిద్య కళాకారులుగా, క్షవర వృత్తిదారులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోని అన్ని దేవాలయాలలో పనిచేస్తున్న నాయీ బ్రాహ్మణులకు చట్టపరమైన ఉద్యోగ భద్రత కల్పించేందుకు కృషి చేస్తామని సుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు. సంగీత కళాశాలలు, బ్యూటీషన్ కోర్సులను అందించే కళాశాలలను అన్ని జిల్లా కేంద్రాలలో ఏర్పాటు చేసేలా రాబోయే ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి పదవీ బాధ్యతలు తీసుకున్న వెంటనే అమలు చేయడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి, బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, వన్నెకుల క్షత్రియ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మిన్నల్ రవి, సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్లూరు బుజ్జి, బీసీ విభాగం తొట్టంబేడు మండల అధ్యక్షుడు సురేంద్ర యాదవ్, తిరుపతి పార్లమెంటు నాయకులు బీమాల భాస్కర్ ముదిరాజ్, చిల్లకూరు మణి, సతీష్, మునిరాజా యాదవ్, నాయీ బ్రాహ్మణ సంక్షేమ సంఘం నాయకులు కృష్ణమూర్తి, రమేష్, శీను, నరసింహులు, మహేష్, శంకర్, మైనారిటీ నాయకులు షేక్ రియాజ్, షేక్ జిలానీ తదితరులు పాల్గొన్నారు.

## మృతులు కుటుంబాలకు ఎమ్మెల్యే సంతాపం

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: నారాయణ వనం సత్యవేడు నియోజకవర్గం లోని సత్యవేడు మండలాలకు చెందిన టిడిపి మద్దతు దారులు బుధవారం మృతి చెందారు నారాయణవనం మండలం భీమునిచెరువు గ్రామానికి చెందిన ఎరుకంబట్టు గుర్రప్ప సత్తి వేడు మండలం శిరనంబూదూరు గ్రామానికి చెందిన మోసెస్ మృతి చెందారు మీరు మృతి వార్త తెలుసుకున్న సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం దేహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు బాధ్యత కుటుంబాలను పార్టీ పరంగా ఆదుకోవడం జరుగుతుందన్నారు ఆయనతో పాటు నారాయణవనం మాజీ ఎంపీపీ పి.గోవిందస్వామి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రంజాన్ తోఫా పంపిణీ

విశాలాంధ్ర -చిత్తూరు: రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని చిత్తూరు నగరంలోని పలువురు ముస్లిం సోదరులకు చిత్తూర్ టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి గురజాల జగన్మోహన్ రంజాన్ తోఫాను పంపిణీ చేశారు. బుధవారం నగరంలోని టాప్ లైన్ పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ముస్లిం మైనార్టీలకు జిజెయం చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా ను పంపిణీ చేశారు.

ఎన్ఎస్ ఇన్స్ట్రుమెంట్ కంపెనీ వితరణతో

# అంగన్వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

**విశాలాంధ్ర– సత్యవేడు:** శ్రీసిటీ ఫౌండేషన్ చొరవతో శ్రీసిటీలోని జపాన్‌కు చెందిన ఆటోమొబైల్ కాంపోనెంట్ తయారీ సంస్థ ఎన్ఎస్ ఇన్స్ట్రుమెంట్స్ ఇండియా పరిశ్రమ యాజమాన్యం తమ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా గొల్లవారిపాలెం గ్రామంలో నూతన అంగన్‌వాడీ భవనానికి బుధవారం శంకుస్థాపన చేశారు. భవన నిర్మాణానికి రూ.29 లక్షలు వెచ్చించనుండగా ఇందుకు అవసరమైన భూమిని శ్రీసిటీ విరాళంగా ఇచ్చింది.లాంఛనంగా సాగిన శంకుస్థాపన కార్యక్రమంలో ఎన్ఎస్ ఇన్స్ట్రుమెంట్స్ అసిస్టెంట్ మేనేజింగ్ డైరెక్టర్ తకావో ఇకరాషి, సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు కోజి ఒగుమా,సంజయ్ ఆనంద్, మల్లేశ్వరన్,సాయికృష్ణ, శ్రీసిటీ ఫౌండేషన్ ప్రతినిధి నిరీషా సన్నారెడ్డి,శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్ (కస్టమర్ రిలేషన్స్) సి.రమేష్ కుమార్, శ్రీసిటీ ఫౌండేషన్ సీనియర్ మేనేజర్ సురేంద్ర కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా తకావో ఇకరాషి మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని ప్రభుత్వ విద్యా సంస్థల మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంలో సంస్థ నిబద్ధతను పునరుద్ఘాటించారు.ముమ్ముందు మరిన్ని కార్యక్రమాలు చేపడతామని చెప్పారు.శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన సందేశంలో ఎన్ఎస్ ఇన్స్ట్రుమెంట్స్ చొరవను అభినందించారు.పరిశ్రమ వర్గాల సహకారంతో ఈ ప్రాంత ప్రభుత్వ విద్యా సంస్థల విద్యా వసతుల అభివృద్ధిపై శ్రీసిటీ ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు.నూతన అంగన్వాడీ భవనం ఏర్పాటుకు సహకరించిన ఎన్ఎస్ ఇన్స్ట్రుమెంట్స్, శ్రీసిటీ ఫౌండేషన్ సంస్థలకు గ్రామ సర్పంచ్ మరియు సత్యవేడు క్లస్టర్ చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ కృతజ్ఞతలు తెలిపారు.కాగా గతంలోను ఎన్ఎస్ ఇన్స్ట్రుమెంట్స్ సంస్థ తన సీఎస్సార్ కార్యక్రమాల ద్వారా సత్యవేడులోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు 26 లక్షల విలువైన అంబులెన్స్ ఏర్పాటు, రూ. 8.5 లక్షలతో తడ జెడ్‌పి హైస్కూల్‌లో టాయిలెట్ బ్లాకుల నిర్మాణం చేపట్టడం జరిగింది.

## బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిపై మళ్లీ సర్వే

**విశాలాంధ్ర–తొట్టంబేడు:** తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిపై బుధవారం మళ్లీ సర్వే నిర్వహించారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు పేరున ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టమ్ (ఐవీఆర్ఎస్) విధానంలో ఈ సర్వే చేశారు. శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కావాలంటే ఒకటి నొక్కాలని... నోటా అయితే రెండు నొక్కాలంటూ ఐవీఆర్ఎస్ విధానంలో అడిగారు. ఇతరుల పేర్లు లేకుండా కేవలం బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నోటా పేరుతో మాత్రమే సర్వే చేసినందున త్రికూటమి తరఫున తమ నేతకు శ్రీకాళహస్తి టికెట్ ఖరారు చేస్తారని ఆయన అభిమానులు, అనుచరులు ఆశగా ఎదురు చూస్తున్నారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు గురువారం తమ పార్టీ అభ్యర్థుల పేర్లు ఖరారు చేస్తారని చెబుతున్న సందర్భంలో శ్రీకాళహస్తికి సంబంధించి ఐవీఆర్ఎస్ సర్వే జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది. కాగా ఇంతకు మునుపే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, ఆయన సతీమణి బొజ్జల రిషితారెడ్డి గురించి ఐవీఆర్ఎస్ విధానంలో సర్వే జరిగిన సంగతి తెలిసిందే.

## ఏపీజే ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళలకు దుస్తులు పంపిణీ

**విశాలాంధ్ర - గూడూరు :** గూడూరు పట్టణం లోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలామ్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేసవికాలం దృష్టిలో ఉంచుకుని 25 మంది పేద మహిళలకు నైటీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు, ఛైర్మన్ డాక్టర్ సయ్యద్ తాజుద్దీన్ మాట్లాడుతూ వేసవి కాలంలో ఉక్కపోతతో మహిళలు అల్లాడుతుంటారని నైటీలు పంపిణీ చేశామన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలను విరివిగా చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సయ్యద్ నియామతుల్లా, ఎస్కే కరీముల్లా, షేక్ కరీమా, సయ్యద్ బర్కతుల్లా, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదానానికి రూ.50వేలు విరాళం

**విశాలాంధ్ర–శ్రీకాళహస్తి:** శ్రీకాళహస్తీశ్వర ఆలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి శ్రీకాళహస్తికి చెందిన హేమంత్ అనే భక్తుడు బుధవారం రూ.50 వేలు విరాళంగా అందించారు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, కార్యనిర్వహణాధికారి ఎస్వీ నాగేశ్వరరావు ఈ విరాళం స్వీకరించారు. దాతకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## భక్తులకు మజ్జిగ పంపిణీ

**విశాలాంధ్ర–శ్రీకాళహస్తి:** శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని మంగళ వారం నిర్వహించిన కైలాసగిరి ప్రదక్షణ సందర్భంగా హైదరాబాదుకు చెందిన రామదూత ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో భక్తులు మజ్జిగ, తాగునీరు పంపిణీ చేశారు. ముక్కంటి భక్తులకు సేవ చేసే భాగ్యం కలగడం అదృష్టంగా భావిస్తున్నట్లు ట్రస్టు సభ్యులు ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో మిద్దె కమలాకర్, మిద్దె వెంకటేశ్వరరావు, మిద్దె పద్మజ, రామదూత చారిటబుల్ ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

## ముక్కంటికి నైవేద్యం తయారీకి పాత్రల వితరణ

**విశాలాంధ్ర–శ్రీకాళహస్తి:** శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి బుధవారం శ్రీకాళహస్తికి చెందిన రాజా, సాయి కిషోర్ అనే భక్తులు సుమారు రూ.24వేలు విలువ చేసే నాలుగు ఇత్తడి నైవేద్యం గిన్నెలను వితరణగా ఇచ్చారు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు వీటిని స్వీకరించారు. దాతలకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు కొండుగారి కృష్ణమూర్తి, సుబ్బరామగుప్తా, అవలపాటి శ్రీనివాసులు, పెద్దిరెడ్డి మల్లికార్జున రెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులు జూలకంటి సుబ్బారావు, కంఠా ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

## నూకతోట ఎన్నికల ప్రచారం

### పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ

**విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ :-** వైయస్సార్ కాంగ్రెస్ సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూతనంగా ఎన్నుకున్న నూకతోట రాజేష్ ఎన్నికల ప్రచారం బుధవారం నిర్వహించారు. మండలంలోని కనమనంబేడు గ్రామంలో వేమలమ్మ దేవతకు పూజలు నిర్వహించి ఈశాన్యం దిశగా ప్రచారాన్ని ప్రారంభించారు. ప్రారంభం ఆరంభంలో పదో మైలు రహదారి యందు సోషల్ మీడియా జిల్లా కో కన్వీనర్ సత్యవేడు నియోజకవర్గం జెసిఎస్ కన్వీనర్ వేలూరు రాకేష్ యువకులతో పెద్ద ఎత్తున బైకులు ద్వారా బైక్ ర్యాలీ నిర్వహించారు. రాకేష్, రాజేష్, ద్విచక్ర వాహనంపై మండల కేంద్రం నుంచి వేమలమ్మ గుడి వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. పూజ పురస్కారాలు నిర్వహించి అనంతరం గ్రామంలోకి ఎన్నికల ప్రచారానికి వెళ్లారు. ప్రచారంలో భాగంగా రాజేష్ నేను మీ వాడిని, నన్ను ఆశీర్వదించి గెలిపించండి గడపగడప ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మణి నాయుడు, గోపాల్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ హరినాథ్ రెడ్డి, సురుటుపల్లి దేవస్థానం బోర్డు మెంబర్ అజయ్ కుమార్ రెడ్డి, కాటూరు ఎంపిటిసి ఎన్ రవి, జయచంద్ర నాయుడు, కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నాయకులు యువకులు పాల్గొన్నారు.

## గాలి భానుప్రకాష్‌ను కలిసిన ఐటీడీపీ సభ్యులు

**విశాలాంధ్ర–పుత్తూరు టౌన్ :** నగరి నియోజకవర్గానికి చెందిన ఐటీడీపీ సభ్యులు బెంగుళూరులో మంగళవారం నాడు జరిగిన ప్రవాసాంధ్రుల ఆత్మీయ సమావేశంలో నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాష్ పుష్పగుచ్ఛంతో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. వచ్చే ఎన్నికల్లో తప్పకుండా అసెంబ్లీలో అడుగుపెట్టాలని ఆకాంక్షించడం జరిగింది భానుప్రకాష్ కలిసిన వారిలో ఐటీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జి.గోపీనాథ్, నియోజకవర్గ ఐటీడీపీ కార్యదర్శులు లీలాప్రసాద్, వెంకటేష్ ప్రసాద్ మహేష్ దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా రక్త పరీక్షలు

**విశాలాంధ్ర - శ్రీకాళహస్తి :** ల్యాబ్ టెక్నీషియన్ డే సందర్భంగా బుధవారం శ్రీకాళహస్తి ల్యాబ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పురపాలక సంఘం, మెప్మ వారి పట్టణ నిరాశ్రయుల వసతి గృహం నందు నిరాశ్రయులకు రక్త పరీక్షలు నిర్వహించి ఆరోగ్యంగా ఉండడానికి కావలసిన సూచనలను తెలియజేశారు. అనంతరం వసతి గృహ నిర్వాహకులకు గ్లూకోమీటర్ను బహుకరించారు. అలాగే నిరాశ్రయులకు పండ్లు బిస్కెట్లు ఆహార పదార్థాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ల్యాబ్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ల్యాబ్ టెక్నీషియన్‌డేను నిరాశ్రయుల వసతి గృహంలో జరుపుకోవడం ఆనందంగా ఉంది అని తెలియజేశారు. ఈ సందర్భంగా యువతరం సేవా సమితి చేస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో శ్రీ కాళహస్తి ల్యాబ్ అసోసియేషన్ సభ్యులు యువతరం సేవా సమితి సభ్యులు, వసతి గృహం నిర్వాహకులు పాల్గొన్నారు.

## చరిత్ర సృష్టిద్దాం- చిలకలూరిపేట తరలిరండి

### టిడిపి నాయకులు పిలుపు

**విశాలాంధ్ర –చిత్తూరు:** ఈనెల 17న చిలకలూరిపేటలో జరిగే బహిరంగ సభకు చిత్తూరు జిల్లానుంచి, లక్షలాదిగా తరలివచ్చి చరిత్రని సృష్టించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు పిలుపునిచ్చారు . కని విని ఎరగని రీతిలో జరిగే ఈ సభకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ , తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ , ఇతర పెద్దలు హాజరవుతున్న ఈ మహాసభకు లక్షలాదిగా ప్రజలు తరలిరావాలని, ఐదు సంవత్సరాలు ఈ రాష్ట్రంలో జరిగినటువంటి పాలనకి చెమర గీతం పాడాలి. జగన్ మోహన్ రెడ్డి ఎన్ని అవాంతరాలు ఎన్ని ఇబ్బందులు సృష్టించిన జనం తరలి వచ్చి చరిత్ర సృష్టించాలి అని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేత సప్తగిరి ప్రసాద్ టిడిపి కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, మండల పార్టీ కార్యదర్శి మధు యాదవ్ ,నియోజకవర్గ తెలుగు రైతు కార్యదర్శి బాబు నాయుడు, పాల్గొన్నారు.

## శ్రీ వరసిద్ధివినాయకుని సేవలో విదేశీయులు

**విశాలాంధ్ర –చిత్తూరు:** కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామిని బుధవారం పలువురు విదేశీ భక్తులు దర్శించుకున్నారు.అమెరికా, కెనడా, నెదర్లాండ్, జర్మనీ, రష్యా, వంటి పలు దేశాలకు చెందిన 46 మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందించారు. స్వామివారి దర్శనం అనంతరం కాణిపాకం అనుబంధ ఆలయాలను వీరు సందర్శించారు.

# వైభవంగా ధ్వజావరోహణం

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహా శివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా 11వ రోజైన బుధవారం సాయంత్రం ధ్వజావరోహణ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా స్వామి వారి గర్భాలయానికి ఎదురుగా ఉన్న ధ్వజస్తంభంపై వృషభ సంకేత ధవళ పతాకాన్ని ఎగరవేసి ధ్వజావరోహణ చేశారు. అంతకు మునుపు ధ్వజస్తంభం వద్ద స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ఈ వేడుకలను తిలకించడానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. ధ్వజావరోహణంతో శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు దాదాపు ముగిసి పోయాయి. సింహాసనం, కామధేనువుపై శివపార్వతుల పురవిహారం శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా 11వ రోజైన బుధవారం రాత్రి నూతన వధూవరులైన శివ పార్వతులు సింహాసనం, కామధేనువుపై పురవిహారం చేశారు. శ్రీకాళహస్తీశ్వరుడు సింహాసనం పైనా... జ్ఞాన ప్రసూనాంబ అమ్మ వారు కామధేనువు పైనా ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. పురవీధుల్లో ఊరేగుతున్న పార్వతీ పరమేశ్వరులకు భక్తులు కర్పూర హారతులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

## రాబోయే ఎన్నికలలో టీడీపీ ని గెలిపించండి. కురుగొండ్ల

**విశాలాంధ్ర -బాలా యపల్లి :** 2024 లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో వెంకటగిరి ఎమ్మెల్యేగా గెలి పించాలని వెంకటగిరి మాజీ ఎమ్మెల్యే కురు గొండ్ల రామకృష్ణ కోరారు.బాలాయపల్లి మండలంలోని నిండలి గ్రామ పంచాయతీలోని నిండలి, వాక్యం గ్రామాలలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాక్యం మెయిన్ గ్రామం,హరిజనవాడ, నిండలి లోప్రతి ఇంటికి వెళ్లి టిడిపి మేనిఫెస్టో లోని సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. కుటుంబంలో చదువుకునే పిల్లలు ఎంతమంది ఉన్నా ఒక్కో విద్యార్థికి 15000 చొప్పున ఇవ్వడం జరుగుతుందని, మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం కల్పించబడుతుందని, రైతు భరోసా ద్వారా ప్రతి రైతుకు ఏడాదికి 20వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. 18 ఏళ్ళు నిండిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు ఇవ్వడం జరుగుతుందని అంతేకాకుండా జయహో బీసీ సభలో 50 సంవత్సరములు నిండిన ప్రతి బీసీ వ్యక్తికి నెలకు 4 వేల రూపాయలు పింఛన్ ఇవ్వడం జరుగుతుందని ప్రకటించారన్నారు. ఈ విధంగా ప్రజా సంక్షేమం కొరకు చంద్రబాబు నాయుడు ఎన్నో పథకాలను ప్రవేశపెడుతున్నాడని కావున వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓట్లు వేయాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రావి మస్తాన్ నాయుడు, సత్యం నాయుడు, తాళ్లూరు ప్రసాద్ నాయుడు, కూను శ్రీహరి, దాసరి కోటేశ్వరరావు, గెరటయ్య నాయుడు,దాసరి రాజగోపాల్ నాయుడు, ప్రభాకర్ నాయుడు, వెంకటకృష్ణ రెడ్డి, సీసీ నాయుడు, సీవీకే నాయుడు, శేఖర్ నాయుడు, మురళి నాయుడు, శేషం నాయుడు, తాళ్ల వెంకటేష్, జడపల్లి కోటేశ్వరరావు, కాట్రగుంట మురళి,బీజేపీ నాయకులు సుధాకర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తూనే ఉంటాం

## టీటీడీ చైర్మెన్ భూమన కరుణాకర రెడ్డి ఉద్ఘాటన

**విశాలాంధ్ర - తిరుపతి :** నగరం తిరుపతి అభివృద్ధికై నిరంతరం మేము శ్రమిస్తూనే ఉంటామని టీటీడీ చైర్మెన్, తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర రెడ్డి అన్నారు. నూతనంగా నిర్మించిన మాస్టర్ ప్లాన్ రోడ్లు గోదాదేవి, కులశేఖర్ ఆళ్వార్ మార్గాలను బుధవారం ఉదయం టీటీడీ చైర్మెన్ భూమన కరుణాకర రెడ్డి ముఖ్య అతిథిగా, తిరుపతి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి, మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అదితి సింగ్, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ ప్రారంభించారు. మొదట గోదాదేవి మార్గాన్ని ప్రారంభిన తరువాత వేద విధ్యార్థులు, పండితులు, పెద్దలు ఎలక్ట్రిక్ వాహనాల్లో మంత్రోచ్చారణ సాగిస్తూ కులశేఖర్ ఆళ్వార్ రోడ్డుకు చేరుకొని అక్కడ ఏర్పాటు చేసిన శిలాఫలకాలను, నేతాజి సుభాష్ చంద్రబోస్, మరోవైపు చంద్రశేఖర్ ఆజాద్, భగత్ సింగ్, రాజ్ గురుల విగ్రహాలను, సెంట్రల్ లైటింగ్, సుందరీకరణ పనులను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా టీటీడీ చైర్మెన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి మాట్లాడుతూ మంచి చేస్తున్నప్పుడు విమర్శిస్తుంటే, క్రుంగ తీస్తుంటే మరింత పట్టుదలతో అభివృద్ధి కోసం తపిస్తూ ముందుకెలుతునే వుంటామన్నారు. రాజకీయాల్లోకి అలా గాల్లో నుంచి రాలేదు మేము, ఉద్యమాలతో, ప్రజలతో మమేకమై ఊరు కోసం తపించే వారమని భూమన అన్నారు. మాస్టర్ ప్లాన్ రోడ్లతో తిరుపతిలో మరో తిరుపతిని సృష్టించడం జరిగిందన్నారు. మొదట మాస్టర్ ప్లాన్ రోడ్ల గురించి భూమన అభినయ్ నాతో అన్నప్పుడు అది కుదిరే పని కాదులే అంటే, లేదు నేను చేసి చూపిస్తాను అని నాతో ఒప్పించి చిత్త శుద్ధితో భూమన అభినయ్ లక్ష్యాన్ని సాధించడం జరిగిందన్నారు. ఈ మాస్టర్ ప్లాన్ రోడ్ల మధ్యలో మా కుటుంబానికి వంద అంకణాలు కూడా లేవని మేము స్పష్టం చేస్తున్నాము. మనం తిరుగుతున్న ఊరికి మంచి చేయాలనే తపనతో శ్రమిస్తున్న భూమన అభినయ్ ని ఆశీర్వదించి, రానున్న ఎన్నికల్లో అభినయ్ ని ఎమ్మెల్యేగా గెలిపించాలని భూమన కరుణాకర రెడ్డి విజ్ఞప్తి చేసారు. మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ తిరుపతి అభివృద్ధికై ఒక పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లి, సాధించిన ఘనత అభినయ్ దేనని, రానున్న కాలంలో అభినయ్ ని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే తిరుపతి ఎన్నో రకాల అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ సభలో ఇంకా శ్వేతా డైరెక్టర్ భూమన సుబ్రమణ్యం రెడ్డి, ఎస్.కె.యూనివర్సిటీ మాజీ వైస్ చాన్స్ లర్ కుసుమకుమారి, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు ఎస్.కె.బాబు లు మాట్లాడుతూ ఆలోచించి, అభివృద్ధికై శ్రమిస్తున్నా భూమన అభినయ్ రెడ్డిని తిరుపతి ఎమ్మెల్యేగా గెలుపించుకుంటే అభివృద్ధి విషయంలో తిరుపతిని దేశంలోనే మొదట ఉంచుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు ఆధం రాధాకృష్ణ రెడ్డి, బోకం అనీల్, ఉమాఅజయ్, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు నరసింహాచారి, వైసిపి తిరుపతి అధ్యక్షులు పాలగిరి ప్రతాప్ రెడ్డి, సీనియర్ నాయకులు దొడ్డారెడ్డి సిద్దారెడ్డి, టౌన్ బ్యాంక్ చైర్మెన్ కేతం జయచంద్రా రెడ్డి, కార్పొరేటర్లు, కౌన్సిల్ సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# శవ రాజకీయాలు వైసిపి కే తెలుసు...గీతాంజలి మృతి బాధాకరం

**విశాలాంధ్ర -పలమనేరు :** మంగళవారం గంగవరం మండలం కేంద్రంలో చేపట్టిన చేయూత కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంకటే గౌడ టిడిపి సోషల్ మీడియాపై చేసిన వ్యాఖ్యలను తిప్పికొడుతూ పలమనేరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్థానిక నేతలు, జనసేన నేతలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పలమనేరు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ.....గత మూడు రోజులుగా ఎమ్మెల్యే వెంకటేగౌడ ప్రజలకు ఏం చెప్పాలో అది చెప్పకుండా ఏదేదో రెచ్చిపోయి మాట్లాడుతున్నారన్నారు.దళితులకు సముచిత స్థానం కల్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీ నే అన్నారు.దళిత పథకాలను రద్దు చేశారు.ఎంతోమందిని ఊచకోత కోశారు.దళితులకు ఈ ఎమ్మెల్యే చేసిందేమి లేదని టిడిపి పార్టీ లో దళితులకు సముచిత స్థానం మా నాయకుడు అమర్నాథ్ రెడ్డి కల్పించారని గుర్తు చేసుకోవాలన్నారు.మున్సిపాలిటీ లో ఎస్ సి వర్గానికి చెందిన ఒకే ఒక్క కౌన్సిలర్ ఉన్న అతనికి వైస్ చైర్మన్ ఆశ చూపి చేతులెత్తేసి సంఘటన ఎమ్మెల్యే మరిచి పోయారని ఎద్దేవా చేశారు.పలమనేరు నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి మదన్మోహన్ గౌడ్ మాట్లాడుతూ....గీతాంజలి మరణం చాలా బాధాకరమని ఆమె ప్రమాద వశాత్తు చనిపోతే దానిని టిడిపి జనసేన పార్టీలకు అంటగట్టడం మీ అధినాయకుడు జగన్ మోహన్ రెడ్డి కి వెన్నతో పెట్టిన విద్య అని ఎద్దేవా చేశారు శవ రాజకీయం అంటేనే వైసీపీ. వైసీపీ అంటేనే శవ రాజకీయం.శవ రాజకీయం చేసేది మీరు.... ఇంత దిగజారుడు రాజకీయాలు చేయడం అవసరమా అని ఎమ్మెల్యే నీ నిల దీశారు.రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సుబ్రహ్మణ్యం గౌడు మాట్లాడుతూ .ఎమ్మెల్యే పిచ్చి ముదిరిపోయి ఏవేవో మాట్లాడుతున్నాడన్నారు.కోడి కత్తితో, శవ రాజకీయాలతో మళ్ళీ అధికారంలోకి రావాలనుకుంటున్నారనీ ప్రజలకు మీ విషయం అంతా తెలిసి పోయిందన్నారు.పలమనేరు పట్టణ ప్రధాన కార్యదర్శి గిరిబాబు మాట్లాడుతూ.ఒక ఎమ్మెల్యే సభ్యత సంస్కారం లేకుండా మాట్లాడడం దౌర్భాగ్యం అన్నారు.నువ్వు అక్రమాలు చేయలేదని కాణిపాకంలో ప్రమాణానికి సిద్ధమా ఎమ్మెల్యే కి సవాల్ విసిరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన నాయకులు పాల్గొన్నారు.

# పలు వార్డులలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం

**విశాలాంధ్ర - పలమనేరు :** పలమనేరు మున్సిపాలిటీ పరిధిలోని 20,21, 22,23 వార్డులలో ఇంటింటికి తెలుగు దేశం బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా రెక్కమాను సర్కిల్‌లింగాయత్ వీధి బోయ వీధికంసలి వీధి సరస్వతి నగర్ పల్లె వీధి అయ్యాకన్నా వీధి తహశీల్దార్ వీధి బజార్ వీధిమారెమ్మ గుడి ఏరియా జవిలి వీధి రఘువీరారెడ్డి కాలనీ మదనపల్లి రోడ్డు దండపల్లి రోడ్లలో ఆయన పర్యటన సాగింది. పత్ర మునస్వామి వీధి, కంసల్ వీధి, మారెమ్మ గుడి వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించి ప్రసంగించారు. అదేవిధంగా ప్రముఖ పారిశ్రామికవేత్త పల్లె రుచులు అధినేత అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో స్వరపరచబడిన రెండు పాటలను ఈ సందర్భంగా విడుదల చేశారు. ఈ కార్యక్రమాలలో నాయకులు ఆర్వీ బాలాజీ, ఆర్ బి సి కుట్టి, గిరిబాబు, సుబ్రహ్మణ్యం గౌడు, ఖాజా పీర్, చాంద్బాషా, నాగరాజు, మదన్, శ్రీధర్,కోటి,లోకేష్, శ్రీనివాసులు, కుమార్, మోహన్, బాబు, చిన్ని, శ్రీనివాసులు,సుబ్బు, యువరాజు తదితరులతో పాటుగా జనసేన నాయకులు దిలీప్, చైతన్య,హరీష్, అరుణ్,నాగరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ఆర్టియుసి జనరల్ సెక్రెటరీగా మురళి రెడ్డి

**విశాలాంధ్ర - క్యాంపస్ :** వైయస్సార్సీపి రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం వైయస్సార్ టియుసి జనరల్ సెక్రెటరీగా వైఎస్ఆర్సిపి ఆల్ యూనివర్సిటీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో రిజిస్ట్రార్ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగి కె.మురళిరెడ్డిని నియమించింది. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు అందినట్లు మురళి రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల లో పనిచేస్తున్న బోధనేతర సిబ్బంది యొక్క పలు రకాలైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించి, పరిష్కార మార్గాలు చూపించినట్లు వెల్లడించారు. వైయస్సార్సీపి ఆల్ యూనివర్సిటీ ఎంప్లాయిస్ రాష్ట్ర అధ్యక్షుడిగా రాష్ట్రంలోని పలు విశ్వవిద్యాలయాలను సందర్శించి అక్కడ పనిచేస్తున్నటువంటి బోధనేతర సిబ్బంది యొక్క సమస్యలను విశ్లేషించి పరిష్కార మార్గాలు చూపించానని ఇందుకు సానుకూలంగా పార్టీ కేంద్రం కార్యాలయం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్సిపి రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా నియమించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయిలో వైఎస్ఆర్టియుసి కమిటీ అధ్యక్ష, కార్యదర్శులకు, సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని బోధనేతర సిబ్బందికి రాష్ట్ర స్థాయి జనరల్ సెక్రెటరీగా మురళి రెడ్డి నియమించడం పట్ల పలువురు వైఎస్ఆర్సిపి పార్టీ నేతలు, బోధన, బోధనేతర, విద్యార్థి సంఘాల నేతలు శుభాకాంక్షలు తెలిపారు.

# జగనన్న పాలనలోనే రాష్ట్రాభివృద్ధి: చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి

**విశాలాంధ్ర-రామచంద్రాపురం** :దేశ రాజకీయ చరిత్రలో ఏ రాష్ట్రంలోనే ఎక్కడా లేనివిధంగా జగనన్న పాలనలోనే ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి పథంలో నిలిచిందని ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తమ్ముడు కుమారుడు చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కుప్పం బాదూరు, రాయలు చెరువు, కొత్త కండ్రిగ,మిట్టకండ్రిగ,సి కె పల్లి ,ఎన్ ఆర్ కమ్మపల్లి, నెత్తకుప్పం,వేపకుప్పం, పంచాయతీ లల్లో గ్రామ సచివాలయ పరిధిలో జరిగిన అభివృద్ధి పనులను ఎంపీపీ బ్రహ్మానంద రెడ్డి జెడ్పిటిసి ఢిల్లీ భాను కుమార్ రెడ్డి, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ చంద్రశేఖర్ రెడ్డి లతో కలిసి చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు సచివాలయ పరిధిలో 66 పనులు గాను సుమారు 7 కోట్ల 80 లక్షలు రూపాయలు ఖర్చు చేసినట్లు తెలిపారు. సమావేశ మందిరాలు, గ్రంథాలయాలు, స్మశాన వాటికల అభివృద్ధి, రచ్చబండలు, సిమెంట్ బల్లలు, యోగ ధ్యాన మందిరాలు, ఆర్ఓ ప్లాంట్లు వంటి అనేక రకాల పనులను గ్రామాల చేపట్టి అభివృద్ధి చేశామన్నారు. ప్రజలందరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సంక్షేమం అభివృద్ధి కొనసాగాలంటే చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ క్రమం లోనే వైయస్సార్ చేయూత చెక్కును లబ్ధిదారులకు అంద జేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1225 మంది అక్క చెల్లెమ్మలకు నాలుగో విడత వైయస్సార్ చేయూత కింద 2 కోట్ల 29 లక్షల రూపాయలు లబ్ధిదారుల ఖాతాలోకి నేరుగా జమ చేసినట్లు వివరించారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ అడ్వైజర్ కమిటీ చైర్మన్ పాతిమా పాలు రఘునాథరెడ్డి, సీనియర్ నాయకులు అత్తూరు దామోదర రెడ్డి,భీకిరెడ్డి, తయ్యూరు మురళి రెడ్డి, సర్పంచ్ లు మాదాసు మురగయ్య, వైస్ ఎంపిపి ఆర్ లావణ్య చంద్రబాబు,డివిజన్ అధ్యక్షుడు అధ్యక్షులు నరసాని చిట్టిబాబు నాయుడు,ముచ్చేలి భాస్కర్ రెడ్డి, తాతిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపిటిసి మంజుల సిద్దారెడ్డి,పుల్లమనాయుడుకండ్రిగ పంచాయతీ కన్వీనర్ కేశవులు రెడ్డి, యశ్వంత్, నెల్లేపల్లి వెంకటేష్ , సాయి ప్రసాద్, శశి కాంత్, మోహన్ రావు, సెంథిల్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ తోనే రాష్ట్ర అభివృద్ధి :పెద్దిరెడ్డి

## ఘనంగా నేదురుమల్లి విగ్రహ ఆవిష్కరణ -జనార్దన్ రెడ్డి సేవలు ఎంత చెప్పినా తరగనివి

## ఈ ప్రాంత అభివృద్ధికి నిదర్శనం స్వర్ణముఖి బ్యారేజ్ :మంత్రి

**విశాలాంధ్ర - వాకాడు** : మండల కేంద్రమైన వాకాడులో మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి విగ్రహ ఆవిష్కరణ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి బుధవారం ఆవిష్కరించారు. అనంతరం గూడూరు నియోజకవర్గ విస్తృత సమావేశ సభలో నేదురుమల్లి జనార్దన్ రెడ్డి తనయుడు తిరుపతి జిల్లా వైసీపీ అధ్యక్షులు,రాష్ట్రకమ్యూనిటీ డెవలప్మెంట్ చైర్మన్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మా తండ్రి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి రాజకీయా ప్రవేశం చేసింది మొదలుకొని గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి ప్రాంతాలను తనదైన శైలిలో అభివృద్ధి పరచి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారనీ వాకాడు, చిట్టమూరు ప్రాంతాల రైతులు ప్రతీ ఆట సాగునీటి సమస్యతో పంటలు పండించుకోలేని స్థితిలో ఉన్నప్పుడు తన స్థిరకాల కోరిక అయిన స్వర్ణముఖి బ్యారేజ్ ని నిర్మించడం జరిగిందని ఈ బ్యారేజ్ నిర్మించింది మొదలుకొని ఈ ప్రాంత రైతులు పుష్కలంగా పంటలు పండించుకుంటున్నారని అంతేకాకుండా బ్యారేజ్ పరిధిలో నీటి నిల్వ ఉండడం వలన భూగర్భ జలాల శాతం పెరిగిందని అలాంటి మహనీయుని కడుపులో తాను జన్మించడం తన అదృష్టం అని వేదిక మీద ఉన్న పెద్దల సహకారంతో ఈ ప్రాంత అభివృద్ధికి తాను కూడా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తానని సభా వేదిక మీద రామ్ కుమార్ రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు.అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ తమ నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలు అన్నిటిని పూర్తి చేశారని రానున్న ఎన్నికలలో కూడా జగన్మోహన్ రెడ్డి ప్రజలను చైతన్యవంతులను చేసే పథకాలతో హామీలు ఇచ్చి ఎన్నికలకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారని చంద్రబాబు నాయుడు హామీలు ఇవ్వడమే తప్ప వాటిని అమలుపరిచే విధానం ఆయన వద్ద లేదని ఓట్లు వేయించుకునే వరకు ఎన్నో హామీలు ఇవ్వడం తప్ప నిలబెట్టుకున్న దాఖలాలు లేవని 2014 ఎన్నికలలో కూడా ఇటు రైతులను అటు డోక్రా సంఘాల మహిళలను వారికి ఇచ్చిన హామీలను అమలు చేయకుండానే మోసం చేశారని మరొకసారి చంద్రబాబు నాయుడు మాటలు నమ్మి ఈ ప్రాంత ప్రజలు మోసపోవద్దని రానున్న ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా మేరిగ మురళీధరన్ ని,తిరుపతి పార్లమెంట్ వైసిపి అభ్యర్థిగా మద్దెల గురుమూర్తి వీరిద్దరిని ఈ ప్రాంత ప్రజలు ఈ ప్రాంత అభివృద్ధి కోసం గెలిపించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని అలాగే వెంకటగిరి నియోజకవర్గ ప్రజలు కూడా ఆ ప్రాంత ప్రజలు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డిని గెలిపించుకొని అభివృద్ధి పథంలో ముందుకు పోవాలని పెదరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీ మద్ధిల గురుమూర్తి, సూళ్లూరురపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య,మేరీగ మురళీధర్, కొడవలూరు భక్తవత్సలరెడ్డి ,బల్లి కళ్యాణ చక్రవర్తి, సత్యనారాయణరెడ్డి, కొడవలూరు ధనంజయ రెడ్డి,ఎల్లసిరి గోపాల్ రెడ్డి,ఎంఆర్సి రెడ్డి రెడ్డి, బాలచంద్ర రెడ్డి,పునక దేవసేనమ్మ,దువ్వూరు అజిత్ కుమార్ రెడ్డి,రౌతు రామకృష్ణ, బూదనం వెంకటరత్నం,పాపా రెడ్డి రాజశేఖర్ రెడ్డివైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులను సమర్ధవంతంగా నిర్వహించాలి:జెసి

**విశాలాంధ్ర -చిత్తూరు:** ఎన్నికల విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని ఎన్నికల ప్రక్రియలో ప్రిసైడింగ్ అధికారులు సహాయ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర అత్యంత ప్రధానమైనదని, ఎన్నికల నియమాలని మననం చేసుకొని తప్పనిసరిగా పాటించాలని జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు పేర్కొన్నారు.బుధవారం చిత్తూరులోని పివీ కేఎన్ కళాశాలలో గల ఆడిటోరియంలో మొదటి విడతలో పిఓలు,ఏపీఓలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారుఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నియమావళి సంపూర్ణ పరిజ్ఞానం సాధించాలని తద్వారా ఎన్నికల నియమాలను ఆచరించాలని ఎట్టి పరిస్థితుల్లోనూ అతిక్రమించకూడదన్నారు. ఎన్నికల సామాగ్రి తీసుకునే సమయంలో పోలింగ్ కేంద్రానికి నియమించిన ఏపీవో ఇతర సిబ్బందితో కలిసి ఎన్నికల సామాగ్రిని తీసుకోవాలని, అధికారులు సూచనల మేరకు పోలింగ్ సామాగ్రిని పోలింగ్ స్టేషన్ కు తీసుకెళ్లాలని తెలిపారు. పోలింగ్ కేంద్రంలో తగిన ఏర్పాట్లతో మాక్ పోలింగ్ నిర్వహించుకుని, ఆ సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పోలింగ్ ఏజెంట్లు కూర్చోవడానికి తగిన ఏర్పాట్లు చేయించి ఎన్నికల కమిషన్ నియమాలు ప్రకారం ఫోటోగ్రఫీ లేదా వీడియోగ్రఫీ లేదా వెబ్ కాస్టింగ్ ఏది అనుమతి ఉంటే వాటిని అనుమతించాలని అన్నారు. నియమావళి ప్రకారం 100 మీటర్ల దూరంలో ఎవరిని అనుమతించకూడదని అన్నారు. అదేవిధంగా క్యూ లైన్ లలో ఎటువంటి ప్రచారాలు కూడా అనుమతించకూడదని తెలిపారు. ఎప్పటికప్పుడు డైరీ నిర్వహిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ పూర్తి అయ్యాక సెక్టోరియల్ అధికారులతో కలసి ఈవీఎంలను రిసీవింగ్ సెంటర్ కు తీసుకెళ్లి అప్పగించాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎన్నికల నియమాలను ఉల్లంఘించకూడదని తెలిపారు.ఈ శిక్షణా కార్యక్రమంలో ఎఫ్ ఎస్ ఓ భవాని అద్వర్యములో టెక్నికల్ బృందం ఈ వి ఎం లపై అవగాహన కల్పించగా. బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ రబ్బానీ భాష, ఏపీడీలు గంగాభవాని, ఉమాదేవి, చిన్న రెడ్డప్ప, మాస్టర్ ఆఫ్ ట్రైనేర్స్ హిమగిరి రెడ్డి, అమరేంద్ర, షంషేర్ ఖాన్, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న లే అవుట్లను పరిశీలించిన రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్

**విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ద్రాక్షాయిని గంగాధరనెల్లూరు మండల కేంద్రంలోని జగనన్న హౌసింగ్ లేఅవుట్లను బుధవారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న గృహ పథకం ద్వారా లబ్ధిదారులకు అందించడంలో చిత్తూరు జిల్లాలోనే గంగాధర నెల్లూరు మండలం మొదటి స్థానంలో నిలవడం అభినందనీయమన్నారు. గంగాధరనెల్లూరు లేఔట్ లో దాదాపు 450 మంది లబ్ధిదారులకు పట్టాలు అందించగా 95 శాతం ప్రజలు గృహాలు నిర్మించుకొని నివసిస్తున్నారని అన్నారు. జగనన్న ప్రభుత్వంలో పేద ప్రజలకు అర్హత ప్రామాణికంగా ఇంటి పట్టాలు మంజూరు చేశారని ప్రభుత్వ సాయంతోనే తాము త్వరగా ఇల్లు నిర్మించుకొని నివసిస్తున్నామని డైరెక్టర్ ద్రాక్షాయినికి లబ్ధిదారులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ లిల్లీ కుమారి, ఇన్చార్జి హౌసింగ్ ఏఈ దాము, వర్క్ ఇన్స్పెక్టర్ గీత పలువురు అధికారులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన ట్రైనీ ఎస్పీ

**విశాలాంధ్ర - తడ** : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా మండల కేంద్రమైన తడ తడ కండ్రిగ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను బుధవారం ట్రైన్ ఎస్పీ దేవరాజ్ మనీష్ పటేల్ పరిశీలించారు.తడ కండ్రిగ లోని ప్రాథమికోన్నత పాఠశాల లోని పోలింగ్ బూత్‌లను పరిశీలించి తడ కండ్రిక బిఎల్ఓ అమరావతి వద్ద పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు, కరెంటు సరఫరా, పోలింగ్ సిబ్బందికి భోజనం ఏర్పాట్లు, ఏఎంఎఫ్ వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈయన వెంట తడ ఎస్సై పి నరసింహా రావు, ఏఎస్ఐ కుమార్ రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంజనీర్స్ అసోసియేషన్ డిస్కం కార్యవర్గం ఎన్నిక

**విశాలాంధ్ర - తిరుపతి** : ఏపీఎస్ ఈబి ఇంజనీర్స్ అసోసియేషన్ డిస్కమ్ సెక్రటరీగా, ఉపాధ్యక్షులుగా ఎన్నికైన పుల్లా బాలాజీ, ఉయ్యాల రమేష్ లు బుధవారం ఏపీ ఎస్పీడీసీఎల్ సిఎండి కే. సంతోష రావును మర్యాదపూరకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఎండి సంతోష రావు మాట్లాడుతూ ఏపీఎస్ ఈబి ఇంజనీర్స్ అసోసియేషన్లో ఎన్నికైన వారికి అభినందనలు తెలియజేశారు. అనంతరం ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్లు వివిఎన్ బాబు, ఎన్విఎస్ సుబ్బరాజు, కే. శివప్రసాద్రెడ్డిలను కూడా అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూరకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు మాధవ రావు, చింతం బాలాజి, భాస్కర నాయుడు, వేణుగోపాల్, గంగాధర్ రెడ్డి, మునిప్రసాద్, జయప్రకాష్, లేడీ రెప్రజెంటేటివ్ స్వాతి, వెంకటలక్షి తదితరులు పాల్గొన్నారు.

## ముక్కంటి ఆలయం అభివృద్ధే ప్రధాన లక్ష్యం

### -అంజూరు తారక శ్రీనివాసులు

**విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:** శ్రీకాళహస్తీశ్వర ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు చెప్పారు. ముక్కంటి ఆలయ పరిపాలన భవనంలో అంజూరు తారక శ్రీనివాసులు అధ్యక్షతన 'మండలి' సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ముక్కంటి ఆలయానికి అనుబంధంగా వేయి లింగాల కోనలోని సహస్ర లింగేశ్వరస్వామి ఆలయం జీర్ణోద్ధరణ చేసి కుంభాబిషేకం చేస్తామన్నారు. గిరి ప్రదక్షణ మార్గంలో ఎదురుసేవ మండపం గల వినాయక ఆలయం పునః నిర్మాణం చేస్తామన్నారు. ఏనుగులగుంట వద్ద గల స్వామి అమ్మవార్ల విడిది మండపాన్ని పునర్నిర్మాణం చేస్తామన్నారు. గాలిగోపురం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన గ్రావెల్ రోడ్డుపై సిమెంట్ రోడ్డు నిర్మాణం చేస్తామన్నారు. బిక్షాల గాలిగోపురం నుంచి శ్రీరామ మందిరం వరకు ఉన్న రోడ్డును వెడల్పు చేసి డివైడర్‌తో సిమెంటు రోడ్డు నిర్మిస్తామన్నారు. శ్రీకాళహస్తి పట్టణం లీలా ప్రెస్ ఎదురుగా ఉన్న స్వామి అమ్మవార్ల విడిది మండపం ఆధునీకరిస్తామన్నారు. అమ్మవారి తెప్పల మండపం పునర్మిర్మాణం చేస్తామన్నారు. సైరన్‌ను ఆలయ ద్వారా నూతనంగా కొనుగోలు చేస్తామన్నారు భరద్వాజ తీర్థం వద్ద శ్రీకాళహస్తి ప్రజల సౌకర్యార్థం ఆధ్యాత్మిక శోభ కలిగిన పార్కులను ఏర్పాటు చేస్తామన్నారు. తిరుమల కొండపై ఏర్పాటు చేసిన తిరునామాలు, శంఖు చక్రం మాదిరిగా శ్రీకాళహస్తిలో మూడు నామాలు, నంది, సింహం ఉండేలా లైటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్వీ నాగేశ్వరరావు, ధర్మకర్తల మండలి సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు పాల్గొన్నారు.

## నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోండి

### నారాయణ వనంలో పోలీసుల కవాతులో డిఎస్పీ

**విశాలాంధ్ర-పుత్తూరు టౌన్ :** నారాయణ వనం మండలం ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ తమ ఓటు హక్కును నిర్భయంగా ఉపయోగించుకోవాలని పుత్తూరు డిఎస్పి శ్రీనివాసరావు కోరారు బుధవారం మండలంలోని తిరువట్యం నారాయణవనం కీళగరం గ్రామాల్లో పోలీసు కవాతు నిర్వహించారు ఈ సందర్భంగా పుత్తూరు డిఎస్పి శ్రీనివాసరావు మాట్లాడుతూ 18 సంవత్సరాలు పూర్తయిన ఓటు హక్కు కలిగి ప్రతి ఒక్కరూ ఎలాంటి ప్రలోబాలకు ఎవరు ఓటును లోబడరాదన్నారు ఎవరు ఓటును వాళ్లే వేసుకోవాలన్నారు ఏదైనా సమస్య ఎదురైతే పోలీసులను ఆశ్రయించాలన్నారు అనంతరం సుమారు 80 మంది పోలీసు సిబ్బందితో నిర్మించిన కవాత ప్రజలను ఆకట్టుకుంది ఈ క్రమంలో ట్రైనింగ్ డిఎస్పి ఇందూ ప్రియ సి ఆర్ పి ఎఫ్ డి ఎస్పి పుత్తూరు రూరల్ సీఐ భాస్కర్ నాయక్ ఎస్ఐ డి లక్ష్మీనారాయణ ఏసీలు జయరాం నాయక్ ఆశీర్వాదం శ్రీనివాసులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.